

RNI NO. TELTEL/2014/61071

జన తెలంగాణ

తెలుగు దిన పత్రిక

PUBLISHED PROM:HYDARABAD,KARIMNAGAR,KAMMAM,V IZAYAWADA,KADAPA,THIRUPATHI

సంపుటి : 14 సంచిక :207 | బుధవారం నవంబర్ 25, 2026 | ఎడిటర్ - ఆర్. చైతన్య | పేజీలు 8 | వెల-5

అటెండర్ మృతి..
కేసీఆర్ తీవ్ర విచారం

- రోడ్డు ప్రమాదంలో మణికుమార్ మృతి.
- ముస్తాబాద్ మండలం బంధనకల్ వద్ద ప్రమాదం.
- మణికుమార్ మృతిపై కేసీఆర్ కుటుంబం దిగ్భ్రాంతి.
- తమ కుటుంబంలో ఒకరిగా కలిసిపోయారని వెల్లడి.



హైదరాబాద్: బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ నివాసంలో అటెండర్‌గా పనిచేస్తున్న మణికుమార్ రోడ్డు ప్రమాదంలో మృతిచెందారు. రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం బంధనకల్ వద్ద జరిగిన ప్రమాదంలో మణికుమార్ చనిపోయారు.
మణికుమార్ మృతిపట్ల కేసీఆర్, ఆయన సతీమణి శోభ, మాజీ మంత్రి కేటీఆర్, శైలిమ దంపతులు, కుటుంబసభ్యులు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మణి తమ కుటుంబంలో ఒకడిగా కలిసిపోయారని..



ఆరేళ్ల తర్వాత..
మళ్లీ ఎన్డీయే గూటికి అకాలీదళ్

- భాజపా--అకాలీదళ్ మధ్య మళ్లీ పొత్తు.
- పొత్తును ప్రకటించిన అమిత్‌షా, సుఖ్‌బీర్ బాదల్.
- పంజాబ్ ఎన్నికల్లో కలిసి పోటీ.

పంజాబ్‌లో వచ్చే ఏడాది ఆరంభంలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలకు అన్ని పార్టీలు సిద్ధమవుతున్నాయి. ఈ క్రమంలోనే దాదాపు ఆరేళ్ల తర్వాత శిరోమణి అకాలీదళ్ మళ్లీ ఎన్డీయే గూటికి చేరింది. భాజపా-అకాలీ దళ్ పొత్తును కేంద్రమంత్రి అమిత్‌షా, శిరోమణి అకాలీదళ్ అధ్యక్షుడు సుఖ్‌బీర్ సింగ్ బాదల్ ప్రకటించారు. ఇరు పార్టీలు పంజాబ్ ఎన్నికల్లో కలిసి పోటీ చేస్తాయని తెలిపారు. పంజాబ్‌ను డ్రగ్స్ రహితంగా మార్చడం, అవినీతి నిర్మూలన, జాతీయవాద శక్తులను బలోపేతం చేయడం,

2లో



తెలంగాణలో కోటి మంది మహిళలకు
ఇందిరమ్మ చీరలు

ఈ నెల 26న పంపిణీ ప్రారంభం.

- అచ్చంపేటలో సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభం.
- గ్రామీణ ప్రాంతాల్లో 65 లక్షల మందికి లబ్ధి.
- పట్టణ ప్రాంతాల్లో 35 లక్షల మందికి పంపిణీ.
- చిలుకపచ్చ రంగులో ప్రత్యేక చీరల రూపకల్పన.
- 95 లక్షల పాలిస్టర్, 5 లక్షల పాలీకాటన్ చీరలు.
- స్థానిక నేత కార్మికులతోనే తయారీ.
- రేషన్‌కార్డు కలిగి, 18 ఏళ్లు నిండిన మహిళలకు అర్హత.
- కలెక్టర్లు, మంత్రుల పర్యవేక్షణలో పంపిణీ.

తెలంగాణలోని కోటి మంది మహిళలకు కోటి ఇందిరమ్మ చీరలను పంపిణీ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమైంది. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా చేపట్టనున్న ఈ పంపిణీ కార్యక్రమాన్ని ఈ నెల 26వ తేదీన నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేటలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రారంభించనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని అర్హులైన మహిళలకు ఈ చీరలను అందజేయనున్నారు.
ఈ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో 65 లక్షల మంది, పట్టణ ప్రాంతాల్లో 35 లక్షల మంది మహిళలు లబ్ధి పొందనున్నారు. మహిళలకు అందించే చీరలను ఆకర్షణీయమైన చిలుకపచ్చ రంగులో ప్రత్యేకంగా రూపొందించారు. మొత్తం కోటి చీరల్లో 95 లక్షల పాలిస్టర్ చీరలు, 5 లక్షల పాలీకాటన్ చీరలు ఉన్నాయి.

స్థానిక నేత కార్మికులకు ప్రోత్సాహం

ఈ చీరల తయారీ బాధ్యతలను తెలంగాణలోని స్థానిక నేత కార్మికులకే అప్పగించడం విశేషం. తద్వారా మహిళలకు చీరలు పంపిణీ చేయడంతో పాటు రాష్ట్రంలోని చేనేత, వస్త్ర పరిశ్రమకు ప్రోత్సాహం అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టింది.

2లో

ఈ నెల 26న అచ్చంపేటలో పంపిణీకి శ్రీకారం చుట్టనున్న

రెండు నెలల బాబుతో
ప్రమాణ స్వీకారానికి



2లో

రేవంత్ హయాంలో
ఒక్క రిజర్వాయర్ అయినా కట్టారా?



ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలి.
లిఫ్టులు ఎన్నాళ్లు నడిపారో వెల్లడించాలి.
సీఎం చెప్పిన జీవో నంబర్ తప్పు.
తెలంగాణ హక్కుల కోసం పోరాడింది బీఆర్ఎస్.

2లో





మత్స్యకారుల బోటు ఆచూకీ కోసం
గాలింపు ముమ్మరం చేయాలి

మిగతాది 2లో

ఆత్మకూరు వైస్ ఛైర్‌పర్సన్ ఎన్నిక
ఉత్కంఠకు తెర

- జనసేన అభ్యర్థి కొలగాని శిరీష విజయం.



2లో

52 బంతుల్లో
వైభవ్ సూర్యవంశీ డబుల్ సెంచరీ..



దోహా: వైభవ్ సూర్యవంశీ 52 బంతుల్లోనే డబుల్ సెంచరీ చేశాడు. 28 సిక్స్‌లు, ఏడు ఫోర్లతో విజృంభించి యూఏఈ బౌలర్లకు చుక్కలు చూపించాడు. డబుల్ సెంచరీ తర్వాత ఎదుర్కొన్న తొలి బంతికి ఔటయ్యాడు. ఉద్దిష్ సూరి వేసిన 12 ఓవర్‌లో వైభవ్ వరుసగా నాలుగు సిక్సర్లు, ఓ ఫోర్ బాదేశాడు. దీంతో లిస్ట్ ఎ క్రికెట్‌లో ఒక ఇన్నింగ్స్‌లో అత్యధిక సిక్సర్లు బాదిన బ్యాటర్‌గా వైభవ్ రికార్డు సృష్టించాడు. 12 ఓవర్లకు స్కోరు 230/2.

2లో

అమరావతిలో
థాయ్ సాంస్కృతిక కేంద్రం ఏర్పాటు చేయాలి: లోకేశ్

- థాయ్ రాయబారికి మంత్రి లోకేశ్ విజ్ఞప్తి.



- ఏపీలో బౌద్ధ పర్యాటక అభివృద్ధికి సహకరించాలి.
- బోధ్‌గయ తరహాలో ప్రత్యేక బౌద్ధ సర్క్యూట్.
- అమరావతి మహాచైత్యం ప్రధాన కేంద్రంగా అభివృద్ధి.
- నాగార్జునకొండ, తొట్లకొండ, బావికొండకు చోటు.
- అమరావతిలో థాయ్ సాంస్కృతిక కేంద్రం ఏర్పాటు ప్రతిపాదన.
- ప్రతిపాదనలను పరిశీలిస్తామని థాయ్ రాయబారి హామీ.

2లో

RN NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
బుధవారం నవంబర్ 25, 2026

సంపాదకీయం

రాయితీలన్నీ ధారపోసి ఈ రాగం ఎందుకు?



'పన్నులు తగ్గించాం, రాయితీలు ఇచ్చాం. మరి ఉద్యోగాలేవి? జీతాల పెంపు ఏది?' అని కార్పొరేట్లను ప్రశ్నించారు ప్రధానమంత్రి మోదీ. నవంబర్ 19న న్యూఢిల్లీలో జరిగిన 'ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ' (ఫిక్కీ) వందేళ్ల వేడుకల్లో ప్రధానమంత్రి పారిశ్రామికవేత్తలను ఉద్దేశించి ప్రసంగించారు. కార్పొరేట్ పన్నును 30 శాతం నుంచి 22శాతానికి తగ్గించామని, రూ.12 లక్షల వరకు ఆదాయపు పన్ను లేకుండా చేశామని గుర్తు చేశారు. ఇన్ని రాయితీలు ఇచ్చినప్పటికీ పారిశ్రామికవేత్తలు కొత్త ఉద్యోగాలను కల్పించలేదని, ఉద్యోగుల జీతాలను పెంచలేదని, దేశాభివృద్ధికి తగినంతగా తోడ్పడలేదని నిలదీశారు. ప్రధాని ప్రసంగంలో ఈ మాటలపై ఇప్పుడు దేశమంతా చర్చ జరుగుతోంది. దీన్ని ఎలా అర్థం చేసుకోవాలి?ఇది కార్పొరేట్ సంస్థలు, ప్రభుత్వం కలిసి ఆడుతున్న లాలూచీ కుస్తీ కాదా?

ప్రధానమంత్రి అంటున్నట్టే-- కార్పొరేట్ పన్నులను రికార్డు స్థాయిలో తగ్గించి, బడా వ్యాపారవేత్తలకు భారీ ప్రోత్సాహకాలు ఇచ్చినా నిరుద్యోగ సమస్య పరిష్కారం కాలేదు. సంపద సృష్టించే ఉద్యోగుల, కార్మికుల జీతాలు పెరగలేదు. అంటే, గత పన్నేండేళ్లుగా బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్పొరేట్ అనుకూల విధానాలు ఆశించిన ఫలితాన్ని ఇవ్వలేదని ప్రధానమంత్రే ఒప్పుకున్నారని అనుకోవచ్చా?

బడా కార్పొరేట్ సంస్థలు ఎప్పుడూ తమ లాభాలను మరింత పెంచుకోవడమే లక్ష్యంగా పనిచేస్తాయి. కార్మిక సంక్షేమం, ఉద్యోగ కల్పన వాటి ప్రాధాన్యతల్లో ఉండవు. ఇది జగమెరిగిన సత్యమే. అయినప్పటికీ ప్రభుత్వం 2019 సెప్టెంబర్‌లో కార్పొరేట్ పన్నును 22 శాతానికి తగ్గించింది. కొత్తగా ప్రారంభించిన మాన్యుఫాక్చరింగ్ రంగ సంస్థలకైతే ఇది 15శాతమే. కనీస ప్రత్యామ్నాయ పన్నును (మినిమం ఆల్టర్నేట్ ట్యాక్స్) 18.5శాతం నుంచి 15శాతానికి తగ్గించింది. ఈ నిర్ణయాల ఫలితంగా, ప్రభుత్వ అంచనాల ప్రకారమే సంవత్సరానికి రూ.3.03 లక్షల కోట్ల మేర పన్నుల ఆదాయం తగ్గింది. అంటే ఆ మేరకు ప్రజాధనం కార్పొరేట్ సంస్థలకు పోయినట్లేగా?

ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి చెందుతున్న వాతావరణం ఉన్నప్పుడే కొత్త కంపెనీలు పెట్టుబడులు పెట్టటానికి ముందుకొస్తాయి. కొత్త ఫ్యాక్టరీల వలన ఉద్యోగాలు పెరుగుతాయి, జీతాలు పెరుగుతాయి. జీతాలు పెరిగితే ప్రజల్లో కొనుగోలుశక్తి పెరుగుతుంది. అప్పుడే మార్కెట్‌లో డిమాండ్ పెరుగుతుంది. డిమాండ్‌ను బట్టి ఇంకా కొత్త పెట్టుబడులు పెరుగుతాయి. దీన్నే అర్థశాస్త్రంలో పాజిటివ్ ఎకనామిక్ సైకిల్ అంటాం. కానీ ఇందుకు భిన్నంగా గత కొన్నేళ్లుగా మన ఆర్థిక చక్రం తిరోగమనంలో ఉంది. నిరుద్యోగం, ఆర్థిక అంతరాలు, అసమానతలు పెరుగుతున్నాయి. అరకొర ఉద్యోగ కల్పన జరిగినా అది అసంఘటిత రంగంలోనే జరిగింది. భద్రత, గ్యారంటీ లేని ఉద్యోగాల్లో గిగ్ వర్కర్లు పెరుగుతున్నారు. తగినంతగా నిధులు కేటాయించకుండా గ్రామీణ ఉపాధి పథకాన్ని ప్రభుత్వమే నీరుగారుస్తున్నది. ఊళ్లలో నిరుద్యోగం పెరిగి, కొనుగోలు శక్తి దిగజారుతున్నది.

బ్యాంక్ ఆఫ్ బరోడా విశ్లేషణ ప్రకారం, ఈ ఆర్థిక సంవత్సరం (2026--27) రెండో త్రైమాసికంలో, అంటే గత మూడు నెలల్లోనే, స్టాక్ మార్కెట్లో నమోదైన 2,600కు పైగా కంపెనీలు సుమారు రూ.4.5 లక్షల కోట్ల నికర లాభాన్ని ఆర్జించాయి. అయితే ఆ లాభాలు అందరికీ సమానంగా అందలేదు. మొదటి ఐదు కంపెనీలు (రిలయన్స్, ఎస్‌బీఐ, ఇండియన్ ఆయిల్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఓఎన్‌జీసీ) దాదాపు 25శాతం లాభాలను ఖాతాలో వేసుకున్నాయి. తరువాతి ఐదు కంపెనీలను కూడా కలుపుకుంటే ఈ మొత్తం పది కంపెనీలూ ఆ లాభాల్లో 38శాతాన్ని సొంతం చేసుకున్నాయి. మొదటి 50 కంపెనీలను తీసుకుంటే అవి ఈ లాభాల్లో ఏకంగా 55శాతాన్ని సొంతం చేసుకున్నాయి. ఈ ఉదాహరణ ఒక్కటి చాలదా లాభాలన్నీ కొందరి చేతుల్లోనే పోగవుతున్నాయని అర్థం చేసుకోవడానికి? పోనీ ఈ లాభాలు వస్తున్న కంపెనీలైనా కొత్త ఉద్యోగాలను ఎందుకు సృష్టించడం లేదు, జీతాలు ఎందుకు పెంచటం లేదు?

పరిశ్రమల పని విధానాన్ని నిర్ణయించేది ప్రభుత్వ విధానాలే. 2018 నుంచి ప్రతి బడ్జెట్‌లో దిగుమతి సుంకాలు పెంచారు. నాణ్యతా నియంత్రణ ఉత్తర్వుల (క్యూసీవోలు) పరిధిలోకి పాలిస్టర్ దారం నుంచి పాదరక్షల వరకు వందలాది ఉత్పత్తులను చేర్చారు. ఫలితంగా చౌకగా దిగుమతి అయ్యే ముడి సరుకులు రావడం లేదు, దేశీయ సరఫరాదారులకు తగినంత రక్షణ దొరుకుతోంది. కానీ పోటీ లేనప్పుడు నూతన ఆవిష్కరణలకు ఒత్తిడి ఉండదు. ఇక్కడ సుంకాలనూ, క్యూసీవోలనూ నిర్ధారించేది పరిశ్రమలు కాదు. ఆ బాధ్యత ప్రభుత్వానిదే.

శ్రమ లేకుండా సంపద లేదు. ఇది ఆర్థికశాస్త్ర మౌలిక సూత్రం. వస్తుసేవల ఉత్పత్తి జరగాలంటే అన్ని రంగాల కార్మికులు, ఉద్యోగులు చేసే శ్రమే ప్రధానం. కానీ బీజేపీ ప్రభుత్వం మాత్రం పెట్టుబడే సంపదను సృష్టిస్తుందన్న తిరోగమన అవగాహనతో నడుస్తోంది. అందుకే దాని విధానాలన్నీ కార్పొరేట్ అనుకూలంగా ఉన్నాయి. ఫలితంగా ఇప్పుడు శ్రమపై పెట్టుబడి ఆధిపత్యం స్థిరపడింది.

ప్రధాని ప్రసంగంలో గమనించాల్సిన మరొక విషయం ఉన్నది. తదుపరి సంస్కరణలు ఏ దిశగా జరగాలన్న అంశంలో ఫిక్కీ రాతపూర్వక సూచనలు ఇవ్వాలని ప్రధానమంత్రి స్వయంగా ఆహ్వానించారు. కార్పొరేట్లకు ఇంత సులభంగా తలుపులు తెరిచి వారి నుంచి సూచనలు ఆహ్వానిస్తున్నారే, మరి శ్రామికుల, ఉద్యోగ సంఘాల సూచనలను ఇలా ఎప్పుడైనా ఆహ్వానించిన సందర్భాలు ఉన్నాయా? దీన్నిబట్టే ప్రభుత్వ విధానాల రూపకల్పనలో ఎవరి గొంతు వినిపిస్తున్నదో, ఎవరి గొంతు దాన్ని ఏ మాత్రం ప్రభావితం చేయలేకపోతున్నదో అర్థమవుతోంది.

అసలు ఉద్యోగాలు పెరగటం లేదని కార్పొరేట్లను నిందించే ముందు ప్రభుత్వం ఈ విషయంలో తనేం చేస్తున్నదో కూడా ఒకసారి సమీక్షించుకోవాలి. అంచనాల ప్రకారం ప్రభుత్వ శాఖల్లో, ప్రభుత్వ రంగ సంస్థల్లో దాదాపు 30 లక్షల శాశ్వత ఉద్యోగ ఖాళీలు భర్తీ కాలేదు. ఆ ఖాళీల్లో తాత్కాలిక, దినసరి, కాంట్రాక్టు, అప్రెంటిస్, ఔట్‌సోర్సింగ్, ఫిక్స్‌డ్ టర్మ్ ఉద్యోగులతో పనిచేయిస్తున్నారు. వారికి అరకొర జీతాలే తప్ప సమాన పనికి సమాన వేతనం లేదు. ప్రభుత్వమే ఉద్యోగ భద్రత కలిగిన, సరైన జీతాలు ఉన్న వ్యవస్థను నిర్మించలేనప్పుడు, ప్రైవేటు కార్పొరేట్ సంస్థలు ఆ బాధ్యత తీసుకోవాలని ఆశించడం ఎంతవరకు సబబు?

కార్మిక చట్టాలను రద్దు చేసి తెచ్చిన వేజ్ కోడ్‌లో కనీస వేతనాల ప్రస్తావనే లేదు. దానికి బదులు 'ఫ్లోర్ రేట్' అంటూ రోజుకు రూ.176 అని కొత్తగా నిర్ణయించారు. ఇలా ఒకపక్క వేతన విధానాన్నే బలహీనపరిచిన ప్రభుత్వం, మరోపక్క 'జీతాలు ఎందుకు పెంచలేదు' అని కార్పొరేట్లను నిలదీయడాన్ని ఎలా అర్థం చేసుకోవాలి? తన విధానపరమైన లోపాల నుంచి ప్రజల దృష్టి మళ్లించే ప్రయత్నం కాదా ఇది? అమెరికన్ తత్వవేత్త, భాషా శాస్త్రవేత్త నోమ్ చామ్‌స్కీ ప్రపంచవ్యాప్తంగా ప్రభుత్వాలన్నీ కార్పొరేట్ సంస్థలకు ప్రతినిధులుగా పనిచేస్తున్నాయని సూత్రీకరించారు. మన దేశంలో జరుగుతున్నది అందుకు భిన్నంగా ఉందా?'సంపద పెరుగుతున్నప్పటికీ అది శ్రమజీవులకు చేరడం లేదు' అని ప్రధానమంత్రి చెప్పింది అక్షరాలా నిజమే. కానీ అందుకు ప్రశ్నించాల్సింది కార్పొరేట్లను మాత్రమే కాదు, విధాన రూపకర్తగా ప్రభుత్వం తనను తానే విమర్శించుకోవాలి. ఖాళీలను భర్తీ చేయడం, కనీస వేతనాన్ని చట్టబద్ధం చేయడం, కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్ వ్యవస్థకు ముగింపు పలకడం, సంపదపై న్యాయమైన పన్ను విధించడం ప్రభుత్వం చేతుల్లో పనులు.

ఎడిటర్ చైతన్య

ఆత్మకూరు వైస్ ఛైర్‌పర్సన్ ఎన్నిక ఉత్కంఠకు తెర

మొదటిపేజీ తరువాయి

నెల్లూరు: నెల్లూరు జిల్లా ఆత్మకూరు మున్సిపల్ వైస్ ఛైర్‌పర్సన్ ఎన్నిక ఉత్కంఠకు తెరపడింది. అధిష్ఠానం నిర్ణయించిన జనసేన అభ్యర్థిని కొలగాని శిరీషకు 17 మంది కౌన్సిలర్లు మద్దతివ్వడంతో ఆమె వైస్ ఛైర్‌పర్సన్‌గా ఎన్నికయ్యారు. ఆత్మకూరు పురపాలక వైస్‌ఛైర్మన్ ఎన్నిక కూటమిలో గందరగోళానికి దారి తీసింది. పొత్తులో భాగంగా ఈ పదవిని జనసేనకు కేటాయించారు. దీంతో 11వ వార్డులో ఎన్నికైన కొలగాని శిరీష పేరును ఆ పార్టీ అధిష్ఠానం ఆదివారం రాత్రి ప్రకటించింది. కానీ ఈమెను కాదని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి జనసేనకే చెందిన వేరే కౌన్సిలర్‌కు సోమవారం జరిగిన కౌన్సిల్ సమావేశంలో ఈ పదవి కట్టబెట్టారు. ఇది డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ దృష్టికి వెళ్లడంతో ఎన్నికను రద్దు చేసి మంగళవారానికి వాయిదా వేయించారు. తాజాగా ఇవాళ నిర్వహించిన ఎన్నికల్లో శిరీష ఎన్నికయ్యారు.

నిన్నంతా ఉద్రిక్తత..

కౌన్సిల్‌లో కూటమికే అధిక్యం ఉంది. జనసేన అభ్యర్థులు నలుగురు గెలిచారు. శిరీష అభ్యర్థిత్వంపై కూటమిలో అభ్యంతరాలు నెలకొనడంతో కొంత ఉత్కంఠ మొదటి నుంచి ఉంది. జనసేనలోని నలుగురిలో ఇద్దరిని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తన కారులో పురపాలక సంఘం కార్యాలయానికి తీసుకురావడంతో వివాదం రేగింది. తమను లోపలకు రాకుండా అడ్డుకున్నారంటూ ఆర్‌వో ఆర్డీవో పావనికి కౌన్సిలర్ శిరీష ఫిర్యాదుచేశారు. జనసేన తరఫున వైస్‌ఛైర్మన్‌గా పోటీ చేసేందుకు బీఫారం ఇచ్చారని తమకు సమాధానం చెప్పాలనడంతో వివాదం పెరిగింది. వారికి కేటాయించిన స్థానాల్లో కూర్చోకుండా కార్యక్రమానికి అడ్డు తగిలారు. పోలీసులు బలవంతంగా వారిని కౌన్సిల్ హాలు నుంచి పంపారు. వైస్‌ఛైర్మన్ ఎన్నిక మొదలు పెట్టారు. జనసేన నాయకుడు నలిశెట్టి శ్రీధర్ ఆధ్వర్యంలో నాయకులు కార్యాలయం ముందు ధర్నా చేశారు. అధిష్ఠానం ఇచ్చిన బీఫారం అభ్యర్థిని కాదని వేరొక కౌన్సిలర్‌కు వైస్‌ఛైర్మన్ ఇవ్వడాన్ని తప్పుబట్టారు. పదవిని అమ్ముకున్నారంటూ ఆరోపణలు చేశారు. మంత్రి ఆనం రామనారాయణరెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. వీరిని బలవంతంగా వాహనాల్లో ఎక్కించి పోలీసుస్టేషన్‌కు తరలించారు. తర్వాత వైస్ ఛైర్‌పర్సన్ ఎన్నికను నిరసిస్తూ 11 వార్డు కౌన్సిలర్ కొలగాని శిరీష, 12వ వార్డు కౌన్సిలర్ గడ్డం సంధ్య పురపాలక కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. వారిని కూడా వాహనాల్లో ఎక్కించి పోలీసుస్టేషన్‌కు తరలించారు. గంటపాటు ఉద్రిక్త వాతావరణం చోటుచేసుకుంది. వీరందరినీ పంపించేసి ఎన్నిక నిర్వహించారు. అనంతరం జనసేన నాయకులు, కౌన్సిలర్లను విడుదల చేశారు.

రెండు నెలల బాబుతో ప్రమాణ స్వీకారానికి

మొదటిపేజీ తరువాయి

బాపట్ల, చీరాల అర్బన్, న్యూస్‌టుడే: బాపట్ల జిల్లా చీరాల పురపాలక ఎన్నికల్లో ఛైర్‌పర్సన్‌గా విజయం సాధించిన ఎరిచెర్ల హనీ స్పందన తన రెండు నెలల బాబుతో పురపాలక కార్యాలయానికి సోమవారం వచ్చి, ప్రమాణ స్వీకారం చేశారు. ఆమె బాలింతగానే ప్రచార కార్యక్రమాల్లో పాల్గొని, ముక్కోణ పోటీలో చీరాల ఛైర్‌పర్సన్‌గా విజయం సాధించారు. ఎంపీ తెన్నేటి కృష్ణప్రసాద్, ఎమ్మెల్యే ఎంఎం కొండయ్యలు హనీ స్పందనను ఛైర్‌పర్సన్ కుర్చీలో కూర్చోబెట్టి శుభాకాంక్షలు తెలిపారు.

అమరావతిలో థాయ్ సాంస్కృతిక కేంద్రం ఏర్పాటు చేయాలి: మంత్రి లోకేశ్ విజ్ఞప్తి

మొదటిపేజీ తరువాయి

విశాఖపట్నం: 'ఆంధ్రప్రదేశ్‌లో బుద్ధిస్ట్ హెరిటేజ్, ఎయిర్ కనెక్టివిటీ, టూరిజం అభివృద్ధికి మరింత సహకారం అందించాలి. బిహార్‌లోని బోధ్‌గయ తరహాలో థాయ్ బౌద్ధ సన్యాసులు, యాత్రికుల కోసం ప్రత్యేక బౌద్ధ పర్యాటక సర్క్యూట్‌ను అభివృద్ధి చేయాలి. అమరావతిలో మహా చైత్య స్తూపాన్ని ప్రధాన కేంద్రంగా చేసుకుని నాగార్జున కొండ, తొట్లకొండ, బావికొండ ప్రాంతాలను ఈ సర్క్యూట్‌లో చేర్చాలి. రాజధాని అమరావతి ప్రాంతంలో థాయ్ సాంస్కృతిక కేంద్రాన్ని ఏర్పాటుచేసి థాయ్‌లాండ్ ప్రతిపాదించిన మ్యూజియాలు, సాంస్కృతిక సంస్థలతో అనుసంధానించాలి' అని థాయ్‌లాండ్ రాయబారి చవనార్ట్ థాంగసుమ్ ఫంట్‌ను రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ కోరారు. సోమవారం విశాఖలోని నొవోటెల్‌లో ఆమెతో లోకేశ్ భేటీ అయ్యారు. చవనార్ట్ థాంగసుమ్ ఫంట్ స్పందిస్తూ..ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలను పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. భారత్, థాయ్‌లాండ్ వ్యూహాత్మక భాగస్వామ్య దేశాలుగా అవతరించాయన్నారు.

మత్స్యకారుల బోటు ఆచూకీ కోసం గాలింపు ముమ్మరం చేయాలి

మొదటిపేజీ తరువాయి

అమరావతి: సముద్రంలో గల్లంతైన మత్స్యకారుల బోటు ఆచూకీ కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక దృష్టి సారించారు. గాలింపు చర్యలపై అధికారులతో మాట్లాడి తాజా పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. బోటును గుర్తించేందుకు మరింత విస్తృతంగా గాలింపు చేపట్టాలని ఆదేశించారు. కాకినాడ జిల్లా ఉప్పాడకు చెందిన ఏడుగురు మత్స్యకారులు నవంబర్ 4న మోటరైజ్డ్ ఫిషింగ్ బోటులో వేటకు వెళ్లారు. పారాదీప్ పోర్టు సమీపానికి చేరుకున్నాక వారి నుంచి సమాచారం నిలిచిపోయింది. ఈ నెల 19 నుంచి బోటుతో సంబంధాలు తెగిపోయాయి. మొబైల్ ఫోన్లు, బోటులోని ట్రాన్స్‌పాండర్ స్విచ్ ఆఫ్ కావడంతో జీపీఎస్ ద్వారా కూడా ఆచూకీ లభించలేదు. కాకినాడ, చెన్నై, ఒడిశా కోస్ట్‌గార్డ్ అధికారుల సమన్వయంతో గాలింపు కొనసాగుతోంది. భారత కోస్ట్‌గార్డ్ నౌకలు, హెలికాప్టర్లతో పారాదీప్ తీరంలో గాలిస్తున్నారు. మత్స్యకారుల కుటుంబాలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ.. గాలింపు పురోగతిని వారికి తెలియజేయాలని చంద్రబాబు అధికారులకు స్పష్టం చేశారు.

కోటి మంది మహిళలకు కోటి ఇందిరమ్మ చీరలు

మొదటిపేజీ తరువాయి

18 ఏళ్లు నిండిన మహిళలకు అర్హత

రేషన్ కార్డు కలిగిన కుటుంబాల్లో 18 ఏళ్లు నిండిన మహిళలను ఇందిరమ్మ చీరల పంపిణీకి అర్హులుగా ప్రభుత్వం గుర్తించింది. లబ్ధిదారుల వివరాలను ఆధార్ కార్డు, ఆహార భద్రత కార్డు ఆధారంగా పరిశీలించనున్నారు. ఇందుకోసం ప్రత్యేక మొబైల్ యాప్‌ను రూపొందించి అర్హుల వివరాలను నమోదు చేయనున్నారు.

కలెక్టర్లు, మంత్రుల పర్యవేక్షణలో పంపిణీ

రాష్ట్రవ్యాప్తంగా చీరల పంపిణీ ప్రక్రియను జిల్లా కలెక్టర్లు, ఆయా జిల్లాల ఇన్‌చార్జి మంత్రుల పర్యవేక్షణలో నిర్వహించనున్నారు. అర్హులైన ప్రతి మహిళకు చీర అందేలా ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తోంది. మహిళా సంక్షేమంతో పాటు స్థానిక నేత కార్మికుల ఉపాధికి తోడ్పాటునందించే ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతోంది.

అటెండర్ మృతి.. కేసీఆర్ తీవ్ర విచారం

మొదటిపేజీ తరువాయి

ఆయన అకాల మరణం ఎంతగానో కలచివేసిందని చెప్పారు. అతడి కుటుంబానికి అండగా ఉంటామన్నారు. అంత్యక్రియలను దగ్గరుండి నిర్వహించాలని మాజీ ఎంపీ జోగినపల్లి సంతోష్ కుమార్, ముస్తాబాద్ మాజీ జడ్పీటీసీ శరత్‌రావుకు కేసీఆర్ సూచించారు.

రేవంత్ హయాంలో ఒక్క రిజర్వాయర్ అయినా కట్టారా?: హరీశ్‌రావు

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: సీఎం రేవంత్‌రెడ్డి హయాంలో కొత్తగా ఒక్క రిజర్వాయర్ అయినా కట్టారా? అని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్‌రావు ప్రశ్నించారు. తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. లిఫ్టులు ఎంత కాలం నడిపారో ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సోమవారం నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో రేవంత్‌రెడ్డి చెప్పిన జీవో నంబర్ తప్పు అని ఆరోపించారు. దీంతో పాటు ఒంగోలు బ్రాంచ్ కెనాల్ అని ఉంటే.. నాగార్జున సాగర్ కెనాల్ అని చెప్పారన్నారు.

"తెలంగాణ హక్కుల కోసం పోరాడిందే బీఆర్ఎస్ పార్టీ. ప్రాణాలను పణంగాపెట్టి కేసీఆర్ తెలంగాణను తీసుకురావడం తప్పా? కృష్ణా జలాల కోసం సెక్షన్ 3 తేవడం తప్పా? టీఆర్ఎస్ పుట్టకముందు అసలు నీళ్ల గురించి ఎవరైనా మాట్లాడారా? తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్ పోరాడుతున్నప్పుడు రేవంత్‌రెడ్డి ఎప్పుడైనా మాట్లాడారా? ఉమ్మడి ఏపీలో సాగర్ కుడి కాల్వకు ఒక నీతి, ఎడమ కాల్వకు మరో నీతి ఉండేది. టీఆర్ఎస్ పార్టీ ఏర్పాటుకు ముందు జూరాలకు ఎక్కువగా ఆయకట్టే లేదు. మెదక్ జిల్లాలో ఆయకట్టు వచ్చింది అంటే బీఆర్ఎస్, కేసీఆర్ వల్లే. పదవుల కోసం పెదవులు మూసుకున్నది కాంగ్రెస్ నేతలు కాదా?

30 ఏళ్లలో కాంగ్రెస్, తెదేపా హయాంలో పాలమూరు జిల్లాలో 30 వేల ఎకరాలకే నీళ్లిచ్చారు. బీఆర్ఎస్ హయాంలో 10 లక్షల ఎకరాలకు నీళ్లిచ్చాం. రేవంత్‌రెడ్డి సీఎం అయ్యాక పాలమూరులో అదనంగా లక్ష ఎకరాలకైనా నీళ్లిచ్చారా? 2024 డిసెంబర్ 3న ఏపీ ప్రభుత్వం 403, 405 జీవోల ద్వారా కుప్పానికి లైనింగ్ చేయించారు. 700 కి.మీ దూరంలోని కుప్పం వరకూ కృష్ణా నీళ్లు ఎలా పారుతున్నాయి?ఇక్కడే ఉన్న పాలమూరుకు మాత్రం కృష్ణా జలాలు రాలేదు. ఉద్యమ సమయంలో, సీఎంగానూ రేవంత్‌రెడ్డి తెలంగాణ ద్రోహిగానే ఉన్నారు" అని హరీశ్‌రావు విమర్శించారు.

ఆరేళ్ల తర్వాత మళ్లీ ఎన్డీయే గూటికి అకాలీదళ్

మొదటిపేజీ తరువాయి

రైతుల సమస్యలను పరిష్కరించడం వంటివి కూటమి కీలక ప్రాధాన్యతలుగా ఉంటాయన్నారు. వచ్చే ఏడాది ఉత్తర్‌ప్రదేశ్ శాసనసభకు జరగబోయే ఎన్నికల్లో సీట్ల సర్దుబాటుపై కాంగ్రెస్, సమాజ్‌వాదీ పార్టీల మధ్య తొలి విడత చర్చలు జరిగాయి. ఈ క్రమంలో కాంగ్రెస్‌కు 26 సీట్లు ఆఫర్ చేసినట్లు సమాజ్‌వాదీ ఎంపీ రాజీవ్ రాయ్ వెల్లడించారు. తమకు 100కుపైగా సీట్లు కావాలని కాంగ్రెస్ కోరుతుండగా.. ఎస్పీ 26 సీట్లు మాత్రమే ఇవ్వడానికి అంగీకరించడం గమనార్హం.

మోదీ అ'ద్వితీయ' నేత

యూపీలో మొత్తం 403 అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. 2022లో ఎస్పీ 347 సీట్లలో పోటీ చేయగా.. 111 చోట్ల విజయం సాధించింది. కాంగ్రెస్ (జతీఅస్థతీవం) 399 చోట్ల బరిలోకి దిగి.. కేవలం రెండు సీట్లకే పరిమితమైంది. అయితే.. 2024 లోక్‌సభ ఎన్నికల్లో 'ఇండియా' కూటమిలో భాగంగా పోటీ చేసిన ఈ పార్టీలు మంచి ఫలితాలు సాధించాయి. అసెంబ్లీ ఎన్నికల్లో ఇదే ఒరవడిని కొనసాగించాలనే ఉత్సాహంతో ఈ రెండు పార్టీలు మళ్లీ కూటమిగా పోటీచేస్తున్నట్లు తెలుస్తోంది.

52 బంతుల్లో వైభవ్ సూర్యవంశీ డబుల్ సెంచరీ.

మొదటిపేజీ తరువాయి

వైభవ్ (192), రింకు సింగ్ (18) పరుగులతో ఉన్నారు.

వైభవ్ విధ్వంసం కొనసాగుతోంది. సిక్సర్ల వర్షం కురిపిస్తున్న అతడు 40 బంతుల్లోనే 150 పరుగులు పూర్తి చేసుకున్నాడు. బాసిల్ హమీద్ వేసిన 11 ఓవర్‌లో వైభవ్ రెండు సిక్సర్లు బాదాడు. ఇప్పటివరకు వైభవ్ 22 సిక్సర్లు బాదడం విశేషం. 11 ఓవర్లకు స్కోరు 202/2. వైభవ్ (164), రింకు సింగ్ (18) పరుగులతో ఉన్నారు.

యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ మరో భారీ రికార్డు ఖాతాలో వేసుకున్నాడు. యూఏఈతో జరుగుతున్న మ్యాచ్‌లో 28 బంతుల్లోనే సెంచరీ పూర్తి చేసుకున్నాడు. లిస్ట్ ఏ క్రికెట్ (50 ఓవర్ల మ్యాచ్)లో ఇదే ఫాస్టెస్ట్ సెంచరీ కావడం విశేషం. ఇంతకుముందు జేక్ ఫ్రేజర్ ఆస్ట్రేలియా దేశవాళీ క్రికెట్‌లో 29 బంతుల్లో శతకం పూర్తి చేసుకున్నాడు. దక్షిణాఫ్రికా ఆటగాడు ఏబీ డివిలియర్స్ 2015లో వెస్టిండీస్‌పై 31 బంతుల్లో సెంచరీ చేశాడు. ఆ రికార్డులన్నింటినీ వైభవ్ బ్రేక్ చేశాడు. 9 ఓవర్లకు భారత్ ఎ స్కోరు 162/2. వైభవ్ (135), రింకు సింగ్ (8) పరుగులతో ఉన్నారు. ఇండియా ఎ టార్గెట్ 250.

వైభవ్ సూర్యవంశీ హాఫ్ సెంచరీ తర్వాత కూడా దూకుడు కొనసాగిస్తున్నాడు. అర్ధ శతకం అనంతరం ఎదుర్కొన్న తొలి నాలుగు బంతులకు వరుసగా 6, 4, 6, 6 బాదేశాడు. ఐదు ఓవర్లకు భారత్ ఎ స్కోరు 100/1. దీంతో లిస్ట్ ఎ క్రికెట్‌లో అతితక్కువ బంతుల్లో 100 రన్స్ చేసిన జట్టుగా ఇండియా ఎ ఘనత సాధించింది. వైభవ్ (82; 23 బంతుల్లో), ప్రభ్‌సిమ్రన్ సింగ్ (2) క్రీజులో ఉన్నారు.

ఆసియా కప్ రైజింగ్ స్టార్స్ వన్డే టోర్నీ లో భాగంగా భారత్ ఎ, యూఏఈ తలపడుతున్నాయి. తొలుత బ్యాటింగ్ చేసిన యూఏఈ నిర్ణీత 50 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 249 పరుగులు చేసింది. ఈ లక్ష్యాన్ని ఛేదించేందుకు భారత్ బరిలోకి దిగింది. ఓపెనర్ వైభవ్ సూర్యవంశీ సిక్సర్లతో విరుచుకుపడుతూ 16 బంతుల్లోనే హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. జాహిద్ అలీ వేసిన ఇన్నింగ్స్ తొలి ఓవర్‌లో వైభవ్ సూర్యవంశీ హ్యాట్రిక్ సిక్స్‌లు బాదేశాడు. ఇబ్రార్ అహ్మద్ వేసిన రెండో ఓవర్‌లో వైభవ్ రెండు సిక్సర్లు, ఓ ఫోర్ రాబట్టాడు. తర్వాత బాసిల్ హమీద్ వేసిన ఓవర్‌లో మూడు సిక్సర్లు బాదేసి 16 బంతుల్లోనే అర్ధ శతకం పూర్తి చేసుకున్నాడు. ఇబ్రార్ అహ్మద్ బౌలింగ్‌లో వరుసగా 4, 6 బాదిన అభిషేక్ శర్మ (12).. తర్వాత బంతికే ఎల్బీడబ్ల్యూగా పెవిలియన్ చేరాడు. 4 ఓవర్లకు భారత్ ఎ స్కోరు 79/1. వైభవ్ (64; 18 బంతుల్లో 2 ఫోర్లు, 9 సిక్స్‌లు), ప్రభ్‌సిమ్రన్ సింగ్ (1) క్రీజులో ఉన్నారు.

ఉమ్మడి కుటుంబాలు తగ్గిపోవడంతోనే డ్రగ్స్ బారిన యువత: కిషన్‌రెడ్డి

హైదరాబాద్: దేశంలో విచ్చలవిడిగా పెరిగిపోతున్న డ్రగ్స్ వల్ల అనేక సమస్యలు ఎదురవుతున్నాయని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. కవాడిగూడలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. "దేశానికి యువత ప్రధానమైన ఆస్తి. ప్రపంచంలోనే భారత్‌లో యువ జనాభా ఎక్కువగా ఉంది. పంజాబ్‌లో యువత డ్రగ్స్‌కు బానిసై నిర్వీర్యం అవుతోంది. దేశాన్ని, యువతను రక్షించుకునేందుకు 'నషా ముక్త్ భారత్' కోసం పని చేయాలని ప్రధాని మోదీ నిర్ణయం తీసుకున్నారు. కొందరు డ్రగ్స్ ద్వారా వచ్చే ఆదాయాన్ని దేశ వ్యతిరేక కార్యక్రమాలకు ఉపయోగిస్తున్నారు. ఉమ్మడి కుటుంబాలు తగ్గిపోవడం.. మత్తు పదార్థాల వినియోగానికి కారణమవుతోంది. పట్టణ ప్రాంతాల్లో 25శాతం యువత డ్రగ్స్ వినియోగిస్తోంది. తల్లిదండ్రులకు దూరంగా ఉన్న పిల్లలకు.. కొత్త పరిచయాలు ఏర్పడి వీటి వినియోగం పెరిగిపోతోంది.

నషా ముక్త్ భారత్ ఉద్యమంలో బస్తీ స్థాయి నుంచి భాగస్వామ్యం చేస్తూ అధికారులతో కమిటీలు వేస్తాం. మొదటి దశలో డ్రగ్స్ ఎక్కడి నుంచి వస్తున్నాయనే సమాచారాన్ని సేకరిస్తున్నాం. పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులకు అవగాహన కల్పించాలని నిర్ణయించాం. ప్రభుత్వమే కాకుండా ప్రతి కుటుంబ సభ్యుడు, విద్యా సంస్థలు భాగస్వామ్యం అయితేనే డ్రగ్స్ రహిత దేశంగా తీర్చిదిద్దవచ్చు. మాదక ద్రవ్యాల ఉత్పత్తి, సరఫరా చేస్తున్న వార

RNI NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
బుధవారం నవంబర్ 25, 2026

బిఆర్ఎస్ పై బురద జల్లేందుకు విఫల యత్నం చేసిండు.

నీళ్ల విషయంలో రేవంత్ రెడ్డి అబద్ధాలకు ఆధారాలతో సహా వాస్తవాలు వివరిస్తూ తెలంగాణ భవన్లో సాగిన మాజీ మంత్రి బిఆర్ఎస్ఎల్పీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు

హైదరాబాద్ నవంబర్ 24 జన తెలంగాణ

రేవంత్ అబద్దాల వరదను పారించిండు. బిఆర్ఎస్ పై బురద జల్లేందుకు విఫల యత్నం చేసిండు.
నీళ్లు ఎత్తుమంటే దుమ్మెత్తి పోస్తున్నడు. అని మండిపడ్డారు
మోకాలుకు బోడిగుండుకు ముడిపెట్టి అతి తెలివి తేటలు ప్రదర్శించిండు.
రేవంత్ నువ్వు నోరు పెంచినంత మాత్రాన, నిందలు వేసినంత మాత్రాన అబద్దాలు నిజం కావు. నిజాలు నిజాలే.
ప్రజలు నీకంటే నాకంటే తెలివైన వారు.
కేసీఆర్ ను ఉరి తీయాలి అంటున్నరేవంత్ రెడ్డి ఎందుకు ఉరి తీయాలి.
కేసీఆర్ ఉద్యమం చేయడం తప్పా, అని
ప్రాణాలు ఫణంగా పెట్టి రాష్ట్రాన్ని సాధించడం తప్పా,
ఎమ్మెల్యే ఎంపీ పదవులకు రాజీనామాలు చేయడం తప్పా,
గోదావరి, కృష్ణాలో నీటి హక్కులు సాధించడం తప్పా
కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడమే తప్పు అన్నట్లు మాట్లాడుతున్నడు.
ఉద్యమ కాలంలో నువ్వు సమైక్య వాదుల సంకలో ఉన్నవు. అని పేర్కొన్నారు
తెలంగాణ బిడ్డల మీద తుపాకీ గురి పెట్టడమే ఒప్పు అన్నట్లు మాట్లాడుతున్నవు
రాజీనామా చేయకుండా జిరాక్స్ కాగితాలు ఇచ్చి నాటకాలు ఆడినవు
రాష్ట్రం ఏర్పడిన కొద్ది కాలంలోనే కూల్చేందుకు ప్రయత్నించి నోట్ల కట్టలతో రెడ్ హ్యాండెడ్ గా దొరికినవు.
ఏపీ నాయకుల డబ్బు మూటలతో కూలగొట్టి ప్రభుత్వాన్ని అస్థిరపరిచే కుట్ర చేసినవు. అని
అదేదో ఒప్పు అన్నట్లు మాట్లాడుతున్నవు.
మేం నీళ్ల లెక్కలు అడుగుతుంటే కల్లు తాగిన కోతి లెక్కమాట్లాడుతున్నవు.ఫ్రస్టేషన్ ఎందుకు వస్తున్నది నీకు రేవంత్ రెడ్డి
ఆదిత్యానాథ్ దాసును పక్కన పెట్టుకొని, చంద్రబాబు దాసుడిని పక్కన పెట్టి మాట్లాడుతున్నవు
పాలమూరు బొంబాయి, బొగ్గుబాయి, దుబాయి బతుకులకు కారణం కాంగ్రెస్ కదా. అని మండిపడ్డారు
కాలిపోయే మోటార్లు, ఎండి పోయిన బావులకు కారణం టీడీపీ, కాంగ్రెస్
ఈ పరిస్థితుల్లో కదా గులాబీ జెండా పుట్టింది.
గులాబీ జెండా పుట్టకముందు ఎవరైనా నీళ్ల గురించి మాట్లాడారా?
ఆనాడు కట్టు బానిసలుగా కాంగ్రెస్, టిడిపి నేతలు చేతులు కట్టుకొని ఉన్నరు.
తెలంగాణ హక్కుల కోసం కొట్టాడింది, ఉద్యమం చేసింది, పోరాటం చేసింది గులాబీ జెండా.
తెలుగుదేశంలో పార్టీ అప్పుడైనా ఇప్పుడైనా రేవంత్ కట్టుబానిస
నీకు తెలంగాణ నీళ్ల గురించి మాట్లాడే నైతిక హక్కు ఉందా. అని
నాగార్జున సాగర్ కుడి కాల్వ నిర్వహణ ప్రభుత్వ నిధులు, ఎడమ కాల్వ నిర్వహణకు మాత్రం రైతుల డబ్బులు
ఆనాడు కాంగ్రెస్ మంత్రులు ఉత్తం, కోమటిరెడ్డి ఎవరైనా మాట్లాడారా
హోలియా నుంచి బయల్దేరి పాదయాత్ర చేస్తం అని కేసీఆర్ బయల్దేరిదే.. కుడికాల్వ లెక్క ప్రభుత్వ నిధులతోనే ఎడమ కాల్వ నిర్వహణ చేస్తం అని జీవో ఇచ్చారు. అని తెలిపారు
జూరాల ఆయకట్టు కర్ణాటకకు డబ్బులు రాకముందు పది వేల ఎకరాలకు రాలే
కేసీఆర్ నిలదీస్తే కదా జూరాల నింపి ఆయకట్టుకు నీళ్లు వచ్చింది.
ఒక్క ఎకరా ఉమ్మడి మెదక్ లో నీళ్లు పారలేదు. కేసీఆర్ పోరాటం వల్ల మెదక్ జిల్లాకు ఆయకట్టు వచ్చింది.
ఎస్ ఆర్ ఎస్పీకి 5లక్షల ఎకరాలు పారలేదు, కేసీఆర్ 9లక్షల ఎకరాలకు నీళ్లు ఇచ్చారు. అని పేర్కొన్నారు
ఎస్ ఆర్ ఎస్పీ స్టేజీ 2లో తుమ్మలు మొలిచాయి.
ఉత్తం ప్రాంతం తుంగతుర్తి, సూర్యాపేట, కోదాడ కూడా గులాబీ జెండా ఎగిరాకే నీళ్లు వచ్చాయి.
ఎస్సారెస్పీ నుంచి దవళేశ్వరం వరకు గోదావరి మీద ఒక్క ఆనకట్ట కట్టారా? ఒక్క చుక్క నీళ్లు తెచ్చారా?
ఎల్లంపల్లి పూర్తి చేసింది, మేడిగడ్డ కట్టింది, అన్నారం, సుందిళ్ల, సమ్మక్క సాగర్ సీతమ్మ సాగర్ కట్టింది బిఆర్ఎస్. అని తెలిపారు
మహబూబ్ నగర్ జిల్లాకు ఒక్క ఎకరాకు నీళ్లు ఇవ్వలేదట.
30 ఏండ్ల కాంగ్రెస్, టిడిపి పాలనలో పాలమూరుకు 30వేల ఎకరాలకు నీళ్లు ఇస్తే, కేసీఆర్ గారు 10లక్షల ఎకరాలకు నీళ్లు ఇచ్చిండు.
పాలమూరును ఆగం పట్టింది కాంగ్రెస్
4వేల కోట్లు ఖర్చు పెట్టి పెండింగ్ ప్రాజెక్టులు రన్నింగ్ ప్రాజెక్టులుగా మార్చి 10లక్షల ఎకరాలకు నీళ్ల ఇచ్చినం.
మాటలు కాదు రేవంత్ ఇది నిజం. అని పేర్కొన్నారు
కల్వకుర్తి నెట్టెంపాడు బీమా కోయిల్ సాగర్ ఆర్డీఎస్ చెరువులు చెక్ డ్యాంలు ఇలా మొత్తం పది లక్షల ఎకరాలకు నీళ్లు ఇచ్చినం.
పల్లెన పల్లేర్లు మొలిచే అనే ఆనాడు మా గోరెటి వెంకన్న పాట రాసిండు.
పల్లెర్లు మొలిచిన పాలమూరును పచ్చబడగొట్టింది బిఆర్ఎస్
ఒక్క పాలమూరు ప్రాజెక్టులపై 30వేల కోట్లు ఖర్చు చేసిం.
నువ్వు సీఎం అయ్యాక గురువుకు గురు దక్షిణ చెల్లించేందుకు చంద్రబాబు జీవో 403, 405 ఇచ్చిండు.
డిసెంబర్ 3, 2024 లైనింగ్ కు జీవో వచ్చింది. 700 కిలోమీటర్ల దూరంలో ఉన్న కుప్పంకు నీళ్లు పారాయి. పాలమూరుకు లేదు. అని
ఎందుకు లైనింగ్ పనులు ఆగలేదు, గురుదక్షిణలో భాగమా రేవంత్ రెడ్డి.
కుప్పంకు నీళ్లు ఎట్లా వెళ్తాయి, పాలమూరుకు ఎందుకు నీళ్లు రావు.
పాలమూరులో దాదాపు 2లక్షల ఎకరాలకు పంటలు ఎండిపోయే పరిస్థితి.
తల్లిపాలు తాగి రొమ్ము గుద్దే చందగా అక్కడే పుట్టి పాలమూరుకు ద్రోహం చేసినవు.
పాలమూరు లిఫ్ట్ పథకానికి 75శాతం పైగా పనులు కేసీఆర్ గారు పూర్తి చేసారు.
ప్యాకేజీ 3లో రెండు మూడు కిలోమీటర్లు తవ్వితే 50 టిఎంసీలు లిఫ్ట్ చేయవచ్చు.
నాడు ఉద్యమయంలో, నేడు ముఖ్యమంత్రిగా ద్రోహం చేస్తున్నావు. అని ధ్వజమెత్తారు
20లక్షల ఎకరాలకు నీళ్లు ఇస్తానని అసెంబ్లీలో పద్దులు పాస్ చేసినవు. అందులో 5శాతం అయినా ఇచ్చినవా? క్షమాపణలు చెప్పు.
ఇస్తే ప్రజల ముందు శ్వేతపత్రం విడుదల చేయి.
47లక్షల ఎకరాలకు కొత్త ఆయకట్టుకు స్థిరీకరణ కింద నీళ్లు ఇచ్చింది.
కాంగ్రెస్ నాటి పదేండ్ల పాలనలో ఇచ్చింది 6.64లక్షల ఎకరాలు ఇచ్చిందనీ గుర్తు చేశారు
నీళ్ల విషయంలో కేసీఆర్ చిత్తశుద్ధిని శంకిస్తారా?
పెండింగ్ ప్రాజెక్టులను రన్నింగ్ ప్రాజెక్టులుగా మార్చింది కేసీఆర్
వరి ఉత్పత్తిలో తెలంగాణ నెంబర్ వన్ ఎట్లా అయ్యింది.
2021-22లోనే తెలంగాణ నెంబర్ వన్.
మిషన్ కాకతీయ, చెక్ డ్యాంలు, పెండింగ్ ప్రాజెక్టుల పూర్తి, కొత్త ప్రాజెక్టులు కట్టడం వల్ల రికార్డు సాధ్యమైంది.
మాయ చేస్తే మంత్రం వేస్తే అయ్యిందా.
నీళ్లు, కరెంట్, రైతు బంధు ఇచ్చినం కనుక సాధ్యం అయ్యిందన్నారు
మూడేళ్లలో ఎన్ని ఎకరాలకు నీళ్లు ఇచ్చినవు ఆ వివరాలు ఉంటే చేసి ఉంటే బయట పెట్టు.
ఇచ్చింది గుండు సున్నా. నీళ్లు ఇవ్వ చేతగాలే, ప్రాజెక్టుల అనుమతులు తేలేదు, డీపీఆర్ వాపస్ వచ్చింది.
అంబేద్కర్, కాలేశ్వరం మూడో డీఎసీ, సమ్మక్క సాగర్ డీపీఆర్లు వాపస్ వచ్చినయి.
కొత్త ఆయకట్టు తేలేదు, కొత్త ప్రాజెక్టు తేలేదు. అని తెలిపారు
జీఆర్ఎంబీ మీటింగ్ లో ఏపీ తెలంగాణకు ఇచ్చిన 7 ప్రాజక్టులకు రద్దు చేయండి అని రాసింది.
మేం అనుమతులు తెస్తే, ఏపీ అనుమతులు రద్దు చేయాలని కోరుతున్నది.
218 టీఎంసీల సామర్థ్యం కలిగిన రిజర్వాయర్లు కట్టినం.
నీ మూడేళ్ల పాలనలో ఒక్క టిఎంసీ రిజర్వాయర్ కట్టినవా?
ఆయకట్టు లేదు, ప్రాజెక్టు లేదు, ఒక రిజర్వాయర్ లేదు.
బురద రాజకీయం తప్ప ఏం చేసినవు.కేసీఆర్ కట్టిన లిఫ్ట్ ఆన్ చేయలేదు.
దేవాదుల, సీతారామ, కుల్వకుర్తి ఎన్ని రోజులు, ఎన్ని గంటలు నడిపినవో వైట్ పేపర్ విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాం.
ఇది కాలం తెచ్చిన కరువు కాదు, కాంగ్రెస్ తెచ్చిన కరువు.
నువ్వ ఎత్తలేదు కాబట్టి చంద్రబాబు 700 కిలోమీటర్లు నీళ్లు తీసుకుపోయిండు.
ఏపీలో క్రాప్ హాలిడే లేదు, తెలంగాణలో క్రాప్ హాలిడే కాంగ్రెస్ హయాంలో మీ ముఖానికి మంచినీల్లు ఇచ్చారా?
కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ లో చెప్పింది, తాగు నీటి పంపిణీ విషయంలో తెలంగాణ రోల్ మోడల్ దేశానికి అని.
మిషన్ భగరీథ పథకం దేశానికి హర్ ఘర్ జల్ అయ్యింది.
ఫ్లోరైడ్ రక్కసికి కారణం కాంగ్రెస్
తాగు నీళ్లు ఇవ్వలేదు, సాగు నీళ్లు ఇవ్వలేదు.
రేవంత్ పచ్చి అబద్దాలు.....
1, పల్నాడు విషయంలో పచ్చి అబద్దాలు
బిఆర్ఎస్ ప్రశ్నిస్తే బ్యాక్ డేట్ తో ఉత్తరాలు రాసి తప్పించుకోవడం
పల్నాడు స్కీం పత్రికలు, మా నాయకులు కేటీఆర్ బయట పెడితే బ్యాక్ డేట్ వేసి తప్పించుకున్నవు.
పల్నాడు స్కీంకు టెండర్లు పిలిచింది. జనవరి 2025లో. మరి అప్పుడు ఏం చేస్తున్నవు.
ఈనెల 15,16 పత్రికలు బయట పెడితే, 18నాడు కేటీఆర్ గారు మాట్లాడారు.
16నాడు మీరు ఉత్తరం రాసారు.
నీళ్ల మంత్రి జిల్లాగా నీకు సోయి లేదు, ముఖ్యమంత్రికి సోయి లేదు
ఏపీ అక్రమంగా ప్రాజెక్టు కడుతుంటే ఏడాది నుంచి మీకు కనీసం సమాచారం లేదు.
ఆనాడు కేసీఆర్ గారు గర్జిస్తే ప్రాజెక్టులు అప్పగించబోమని బ్యాక్ డేట్ వేసి లేఖలు రాసారు.
గోదావరి ఏడు ప్రాజెక్టులు రద్దు చేయాలన్న ఆలోచన విరమించుకోవాలని బిఆర్ఎస్ కొట్లాడితే బ్యాక్ డేట్ వేసి లేఖలు రాసారు.
బనకచర్ల విషయంలోనూ అంతే..
బిఆర్ఎస్ ఉన్నపుడే పల్నాడు జీవో 2022లో వచ్చింది అంటున్నడు రేవంత్ రెడ్డి.
ఆనాడు నాగార్జున సాగర్ నుంచి నీళ్లు తీసుకుంటాం అని ఎక్కడా లేదు.
నువ్వ వచ్చాక జీవో 453జీవో వచ్చింది. నాగార్జున సాగర్ కింది నుంచి పొక్క కొట్టి నీళ్లు తీసుకుపోయే జీవో ఇది.
పాత జీవో తెచ్చి అప్పుడే వచ్చింది అంటున్నడు.
రేవంత్ వచ్చిన తర్వాత వచ్చిన 458 జీవోలో క్లియర్ గా ఉంది.
1.865 టీఎంసీ నాగార్జున సాగర్ నుంచి తీసుకుంటాం అని స్పష్టంగా ఉంది.
గతంలో ఉన్న డ్రింకింగ్ వాటర్ తీసుకునే వాటర్ సోర్సును నాగార్జున సాగర్ కు మార్చండి అని ఉంది.
2022 జీవోలో ఎక్కడైనా ఉందా?
నిన్న ఒక్క మాట కూడా పల్నాడును అడ్డుకుంటాం అనలేదు? ఎందుకు అనలేదు.
ఇంత జరుగుతుంటే నిన్న హైదరాబాద్ లో కేఆర్ఎంబీ మీటింగ్ జరిగింది.
పల్నాడు గురించి ఒక్క మాట చర్చ లేదు అని ఏపీ ఇంజినీర్లు చెబుతున్నరు.
తెలంగాణ ఇంజినీర్లు నోరు మూసుకొని పోయారు. రేవంత్ చెప్పిండు గనుక మన ఇంజినీర్లు కనీసం పల్నాడు స్కీం గురించి మాట్లాడలేదు.
దొంగే దొంగ అన్నట్లు అరిచినట్లు లేదా రేవంత్ రెడ్డి?
482 జీవో అంటున్నడు అది కాదు.. నిజానికి అది జీవో నెంబర్ 483.
ఎన్ ఎస్ పీ ఓబీసీ కెనాల బ్రాంచ్ కెనాల్ నుంచి తీసుకుంటం అని జీవోలో ఉంది.. కానీ రేవంత్ మాత్రం నాగార్జున సాగర్ నుంచి నీళ్లు పోతాయి అని అంటున్నడు.
పల్నాడు వాటర్ గ్రిడ్ లో అడ్డంగా దొరికిండు దాని నుంచి తప్పించుకునేందుకు ఎన్ని తిప్పలు పడుతున్నడు.
అబద్దాలకు అంగీ లాగు వేస్తే రేవంత్ అంటరు.
రేవంత్ కు అబద్దాల్లో ఆస్కార్ అవార్డు ఇవ్వాలె.
2, 299:512 విషయంలో.....
నీ పక్కన కూసున్న పాపాత్ములే 299 వాటా తెచ్చింది.
299:512 కు కర్త కర్మ క్రియ కాంగ్రెస్ పార్టీ.
పీకే మొహంతి చీఫ్ సెక్రెటరీ ఉమ్మడి రాష్ట్రంలో ఉన్నపుడు శ్రీకృష్ణ కమిటీకి ఇచ్చిన కాపీలో ఉంది.
అందరు ఎమ్మెల్యేలకు ఆనాడు ఇచ్చారు.
ఉమ్మడి రాష్ట్రంలో నాటి కాంగ్రెస్, టిడిపి పాలకులు కృష్ణా జాలాల్లో 299కి పరిమితం చేసారు.
విభజన బిల్లులో పెట్టింది మీ కాంగ్రెస్ ప్రభుత్వం కదా?
తెలంగాణ రాష్ట్రం వచ్చిన 42రోజుల్లో కేసీఆర్ గారు ఢిల్లీ వెళ్లి సెక్షన్ 3 కింద కంప్లైంట్ ఇచ్చారు.
తమ్మిడిహట్టి దగ్గర ప్రాజెక్టు కడతా అని మహారాష్ట్ర ముఖ్యమంత్రి అపాయింట్మెంట్ కో?సం మూడేళ్ల సమయం పట్టింది.
ఆనాడు తెలంగాణ ఏర్పడిన 42రోజుల్లో కేసీఆర్ గారు ఢిల్లీ పోయి కృష్ణాలో తెలంగాణకు జరుగుతున్న నష్టం గురించి, వాటా గురించి పట్టబట్టారు.
కేంద్ర మంత్రి ఉమాభారతి గారిని కలిసి ట్రిబ్యునల్ వేయాలని కోరారు.
ఆ లేఖలో కేసీఆర్ ఏమన్నరు.. 299 కాకుండా మరోక 581 టీఎంసీలు తెలంగాణకు కృష్ణాలో అవసరం ఉందన్నరు.
శాశ్వతంగా ఒప్పుకున్నం అంటున్నడు రేవంత్ రెడ్డి..
299కి నాడి ఉమ్మడి పాలకులు కారణం.
2015 అగ్రిమెంట్ కు మూల కారణం నాటి కాంగ్రెస్ ఉమ్మడి రాష్ట్రంలో పెట్టిన డాక్యుమెంట్.
ట్రిబ్యునల్ ముందు గానీ, కోర్టు ఆర్డర్లకు చెల్లదు అని టెంపరరీ మెజర్ గా చేసుకున్న ఒప్పందం అది.
నిజంగా శాశ్వతంగా ఒప్పుకుంటే ఎందుకు కేసీఆర్ గారు ట్రిబ్యునల్ సాధించారు.
మూడేళ్ల దాకా మహారాష్ట్రతో చర్చలు జరపకుండా కుంభకర్ణుడిలా నిద్రపోతున్నవు.
కేసీఆర్ హరీశ్ రావు సంతకం పెట్టిండు అంటున్నవు.
నీ ముద్దల ఆదిత్యానాథ్ దాస్ సంతకం పెట్టిండు.
చంద్రబాబు దాసుడు దాసుని పెట్టుకొని ఆడుతున్నవు.
పర్మినెంట్ అగ్రిమెంట్ అనేది లేదు. కాలేదు. కావాలని తప్పు మాట్లాడుతున్నవు.
అవార్డు వచ్చే వరకు 50:50 వాడాలని 30లెటర్లు రాసినం.
శాశ్వతంగా ఒప్పుకుంటే 30లెటర్లు ఎందుకు రాసాము.
ఎందుకు ట్రిబ్యునల్ వేయాలని కేసీఆర్ గారు అడిగారు.
ఇవి కాకుండా కే ఆర్ ఎం బీ, అపెక్స్ మీటింగ్ లలో అడిగాం.
ఉరి వేయాల్సింది నిన్ను, నీ ఉత్తం కుమార్ రెడ్డికి వేయాలె.
నాగార్జున సాగర్ కు పొక్క కొడుతుంటే కుంభకర్ణ నిద్ర పోతున్నందుకు ఉరి వేయాలె.
దేవాదుల, సీతారామ నీళ్లు లిఫ్ట్ చేయకుండా మోసం చేసినందుకు ఉరి వేయాలె.
కుప్పంకు 700 కిలోమీటర్లు తీసుకుపోతుంటే మౌనంగా ఉన్నందుకు ఉరి వేయాలె.
వారం పది రోజులు అసెంబ్లీలో మాట్లాడడానికి నేను సిద్దం
అసెంబ్లీ పెట్టు మైకులు కట్ చేయకు. అన్నం తినకుండా మాట్లాడడానికి మేం సిద్దం.
నువ్వు సిద్దమా?
కేంద్ర మంత్రి గారు హామి ఇస్తే, సుప్రీంకోర్టులో కేసు వాపస్ తీసుకొని ట్రిబ్యునల్ సాధించింది మేము.
మూడేల్ల నుంచి వాదనలు కూడా వినిపించడం కూడా చేతకావడం లేదు. చేతగాని దద్దమ్మవు.
ఎన్ని సార్లు ఎక్సటెన్షన్ ఇస్తరు, ఎందుకు ప్రధాని, జలశక్తి మంత్రిని అడగటం లేదు.
ప్రాణాలు సైతం లెక్క చేయని మనిషి కేసీఆర్. అలాంటి వ్యక్తి తెలంగాణకు నీళ్ల విషయంలో అన్యాయం చేసిండని పచ్చి అబద్దాలు మాట్లాడుతావా?
ఆన్ గోయింగ్ ప్రాజెక్టులను పూర్తి చేసుకున్నం గనుక మాకు 50శాతం ఇవ్వండని 2018 నుంచి అడుగుతున్నాం.
2021 ఆగస్టు, అక్టోబర్ 2022, డిసెంబర్ 2022 నాడు ఇట్ల అనేక లేఖలు రాసినం.
2020 తర్వాత పర్మినెంట్ అప్పగించినం అనేది పూర్తిగా తప్పు.
అబద్దాలు తప్ప నిజాలు చెప్పడం రేవంత్ కు చేతగాదు.
పిచ్చి పీక్స్ కు పోయి మాట్లాడుతున్నడు రేవంత్ రెడ్డి.
ఇన్ని మాట్లాడిన రేవంత్ రెడ్డి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 17.02.2025 మీటింగ్ లో అదే 299:512 తాత్కాలిక ఒప్పందానికి ఒప్పుకొని వచ్చిండు.
అంటే నువ్వు మరణశాసనం రాసినట్లా. మేం అనలేమా?
ఈ సమస్యకు పరిష్కారం కేసీఆర్ గారు సాధించిన ట్రిబ్యునల్
మీరు గట్టిగా ఫైట్ చేస్తే అవార్డు వస్తుంది తెలంగాణ న్యాయమైన నీటి వాటా దక్కుతుంది.
3, నీటి వినియోగం గురించి అవే పచ్చి అబద్దాలు మాట్లాడిండు.
పర్సెంటేజీ, టీఎంసీ ఏది అనుకూలంగా ఉంటే అది వాడి కంఫర్ట్ గా చెబుతున్నడు.
2024-25లో ఏపీ 718, తెలంగాణ 286 వాడింది పర్సెంటేజీ 28శాతం
2025-26 ఏపీ 771, తెలంగాణ 267 పర్సెంటేజీ 25శాతం చరిత్రలో అత్యల్పం.
2026-27 ఈ ఏడాదిలో 110 టీఎంసీ వాడినం అంటడు.
అవసరం ఉన్న చోట పర్సెంటేజీ చెబుతాడు. అవసరం ఉన్న చోట టీఎంసీ చెబుతాడు.
ఎవర్ లోయెస్ట్ నీటి వినియోగం చేసిన చేతగాని దద్దమ్మ ప్రభుత్వం ఇది.
4, రాయలసీమ లిఫ్ట్ గురించి అదే పచ్చి అబద్దం...
ఎంత వల్గారిటీ అంటే.. ఎంత వక్రీకరణ అంటే..
గతంలో నేనే లిఫ్ట్ ఆపినా అన్నడు రేవంత్..
దాన్ని ఖండిస్తూ చంద్రబాబు ఒక ప్రెస్ రిలీజ్ ఇచ్చిండు.
అందులో ఏమంటడు.. ఎన్జీటీలో కేసులు వేసి తెలంగాణ ప్రభుత్వం పనులు నిలిపివేసింది తప్ప, రేవంత్ ఆపలేదు అని నీ గురువు చంద్రబాబు చెప్పిండు.
చెంపపగిలేలా చంద్రబాబు సమాధానం చెప్పినా నీకు బుద్ది రాలేదు, సిగ్గురాలేదు.
జగన్ 2019లో వచ్చిండు. 05.05.2020లో జీవో వచ్చింది అంటడు.
అసలు జీవో రాకముందే మేం అడ్డుకుంటూ ఉత్తరం రాసినం.
20.01.2020 నాడు రాసిన లేఖలో పత్రికల్లో వచ్చిన వార్తల ఆధారంగా రాయలసీమను అడ్డుకోవాలని కేఆర్ఎంబీకి లేఖ రాసింది బిఆర్ఎస్ ప్రభుత్వం.
రేవంత్ మాత్రం జగన్ రాంగనే కేసీఆర్ ఒప్పుకున్నడు అంటడు.
జీవో వచ్చిన వారం రోజుల్లో కూడా అడ్డుకోవాలని లేఖ రాసినం.
పల్నాడుకు జనవరిలో టెండర్లు పిలిస్తే, నువ్వు బ్యాక్ డేట్ వేసి లేఖ రాసినవు.
కేఆర్ఎంబీ మీటింగ్ జరిగితే 04.06.2020 నాడు మేం రాయలసీమను అడ్డుకున్నం.
ఆరోజు కేఆర్ఎంబీని ఒప్పించి ప్రాజెక్టును ఆపాలని నెలలో ఏపీకి డైరెక్షన్ ఇప్పించినం.
కేసీఆర్ గారు 02.10.2020 నాడు గజేంద్ర సింగ్ షెకావత్ కు రాయలసీమ లిఫ్ట్ ను తీవ్రంగా వ్యతిరేకిస్తూ లేఖ రాసారు.
కేఆర్ఎంబీ చెప్పాక కూడా టెండర్లు పిలిచారు, ఇది అక్రమ ప్రాజెక్టు ఎలాంటి హక్కు లేదు, ఈ ఎజెండాను సెకెండ్ అపెక్స్ మీటింగ్ లో పెట్టాలి, వెంటనే ఆపడంతో పాటు, శ్రీశైలం రిజర్వాయర్ కంట్రోల్ ను తెలంగాణకు ఇవ్వండి అని ధైర్యంగా రాసిండు.
ఇది నిజం రేవంత్ చెప్పింది పచ్చి అబద్దం.
కేంద్ర మంత్రి సాక్షిగా, జగన్ ను ఎదురుగా కర్చీబెట్టి చెప్పిండు. రాయలసీమ ఆపకుంటే ఆలంపూర్ దగ్గర బ్యారేజీ కడతా అని చెప్పిండు కేసీఆర్
జోగులాంబ బ్యారేజీ జీవో కూడా ఇచ్చిండు కేసీఆర్
గ్రీన్ ట్రిబ్యునల్ ద్వారా ఎన్జీటీలో స్టే తెచ్చిండు కేసీఆర్. ఇప్పుడు అదే స్థితిలో ఉంది.
రాయలసీమ లిఫ్ట్ చరిత్ర ఇది. కానీ నువ్వ కేసీఆర్ కు జగన్ కు రాసిఇచ్చిండు అని పచ్చి అబద్దాలు మాట్లాడినవు.
రాయలసీమ లిఫ్ట్ ఈరోజు ఆగి ఉందంటే దానికి కారణం బిఆర్ఎస్ పోరాటం.
మొత్తం 19 ఉత్తరాలు రాసినం రాయలసీమ లిఫ్ట్ ఆపాలని.
ఇది కాక అపెక్స్ కౌన్సిల్ లో మాట్లాడినం.
5, పోతిరెడ్డిపాడు లిఫ్ట్ గురించి అవే పచ్చి అబద్దాలు..
మేం మంత్రులు అయినం అంటే కేసీఆర్ గారి బిక్ష. వైయస్ ఎవరు.
మంత్రి పదవులను గడ్డి పోచలుగా భావించి రాజీనామాలు చేసినం.
మేం రాజీనామాలు చేసిన తర్వాత పోతిరెడ్డిపాడు జీవో వచ్చింది.
అప్పటికే మేం రాజీనామా చేసినం అంటే, గ్రాంట్స్ లో ఉంది అంటడు.
సీఎంను చూస్తే నాకు పిటీగా ఉంది.
మూడేళ్ల ముఖ్యమంత్రికి కనీసం బడ్జెట్ గురించి, పద్దుల గురించి తెల్వదు.
జర్నలిస్టులకు అందరికి తెలుసు కానీ నీకు తెలియదు.
డిమాండ్స్ గ్రాంట్స్ క్యాబినెట్ అప్రూవ్ చేస్తది అంటడు.
క్యాబినెట్ కు పద్దులు రానే రావు అసలు.
ఎంగిలి మెతుకులకు ఆశ పడ్డది కాంగ్రెస్ నాయకులు
పోతిరెడ్డిపాడుపై అపోహలు వద్దు అని చిన్నారెడ్డి వ్యాసాలు రాసిండు.
మేం పదవులు వదిలితే, మీరు మంత్రులు అయ్యారు.
అసెంబ్లీలో పోరాటం చేసినం. 42రోజులు అసెంబ్లీని స్తంభింపజేసినం.
26 ఎమ్మెల్యేలం పోరాటం చేసినం.
2005లో పోతిరెడ్డిపాడు మీద అడ్జర్న్ మోషన్ ఇచ్చినం.
అసెంబ్లీ మినట్స్ లో ఉన్నాయి. జీవో 170 రద్దు చేయాలని పోతిరెడ్డిపాడుపై చర్చ జరగాలని పట్టుబట్టినం. పోడియం వద్ద నినాదాలు చేసినం.
3,4,5,6,7,8 అక్టోబర్ 2005 రోజుల్లో అసెంబ్లీలో ఇదంతా జరిగిందని మినట్స్ స్పష్టం చేస్తున్నాయి.
కానీ ఆరోజు ఇదే తెలంగాణ కాంగ్రెస్ మంత్రులు శ్రీధర్ బాబు, ఉత్తం, కోమటి, దామోదర, చిన్నారెడ్డి నోళ్లు మూసుకొని ఉన్నరు.
అసెంబ్లీలో ఒక రోజు కాదు గంటలు గంటలు మాట్లాడినం.
ప్రధాన ప్రతిపక్షంగా టిడిపి ఉన్నా, మేం నిలదీస్తే మాకు పోతిరెడ్డిపాడుపై మైక్ మొదట ఇచ్చారు.
పదవుల కోసం పెదవులు మూసుకున్నది, ఎంగిలి మెతుకుల కోసం మోసం చేసింది కాంగ్రెస్.
ఆరోజు హంద్రినీవాకు హరతులు పట్టింది మీరు
చిన్నారెడ్డి వ్యాసాలు రాసిండు.
ఎంగిలి మెతుకులకు ఆశపడ్డది తెలంగాణ కాంగ్రెస్.
పచ్చి అబద్దాలను ప్రచారం చేస్తున్నారు.
నీళ్లు ఎత్తుమంటే ఆరోజు అన్నారం సుందిళ్ల కూలితే భద్రాచలం కొట్టుకుపోతుంది అన్నడు.
ఇప్పుడేమో మేడిగడ్డ దగ్గర నీళ్లు ఎత్తకుంటే దేవాదుల సీతమ్మ సాగర్ ఉంది అంటున్నడు.
గ్రావిటీ ద్వారా తమ్మిడిహట్టి నుంచి ఎల్లంపల్లికి నీళ్లు రావు అని రేవంత్ చావు కబురు చల్లగ చెప్పిండు.
గ్రావిటీ ద్వారా నీళ్లు తెస్తాం అని చెప్పిన రేవంత్ రెడ్డి ఇప్పుడు మాట మార్చిండు.
గ్రావిటీ అని చెప్పినందుకు చెంపలు వేసుకొని క్షమాపణలు చెప్పు.
మేడిపండు లెక్క పొట్ట విప్పితే పురుగులు
నోరు విప్పితే అబద్దం
మా పోటీ బీఆర్ఎస్ తోని అని ఒక కాంక్లేవ్ లో చెప్పిండు.
ఆయన ఎమ్మెల్యేలే అడ్డగోలుగా ఆరోపణలు చేస్తున్నరు.
బిఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని అర్థమై కుట్రలు చేస్తున్నవు
నిద్రలో కూడా కేసీఆర్ నే కలువరిస్తున్నవు.
ప్రెస్ మీట్ పెడితే కేసీఆర్ పేరు 50 సార్లు ఉంటది
బిఆర్ఎస్ గెలుపు ఖాయం అయ్యింది.
అందుకే ఫ్రస్టేషన్ బురద రాజకీయాలు పాల్పడుతున్నడు.
తెలంగాణ కోసం పోరాడుతూనే ఉంటం.
కేసీఆర్ గారు అన్ని గమనిస్తున్నారు. ఎప్పుడు రావాల్నో అప్పుడు వస్తరు.
ప్రజాక్షేత్రంలో ఎండగడుతారు.
మీడియా సమావేశంలో మండలి ఫ్లోర్ మధుసూదనా చారి, మాజీ మంత్రులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, లక్ష్మారెడ్డి, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, కార్పొరేషన్ మాజీ చైర్మన్లు దేవి ప్రసాద్, ఎర్రోళ్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.



RNI NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
బుధవారం నవంబర్ 25, 2026

ఘన వ్యర్థాల నిర్వహణ నిబంధనలు--2026పై హోటళ్లు, రెస్టారెంట్ల నిర్వాహకులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించిన జవీజ

సైబరాబాద్ నవంబర్ 24, జన తెలంగాణ

సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జవీజ) ఆధ్వర్యంలో హోటళ్లు, రెస్టారెంట్ల నిర్వాహకులకు ఘన వ్యర్థాల నిర్వహణ నిబంధనలు--2026 (ూశీశ్రీఅఎ ఔుర్వ మీుఱుస్త్రవఎవఱ్ =బశ్రీవం, 2026)లి మరియు తప్పనిసరి రిజిస్ట్రేషన్ మార్గదర్శకాలపై అవగాహన కల్పించేందుకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి.

ఈ కార్యక్రమాల్లో భాగంగా కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి (జూజదీ) రూపొందించిన అధికారిక పోర్టల్ లిఎఎఎ.ంఎఎ.ఎజూఎఎ.స్త్రశీఙ.అఅలి ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకునే విధానం, వ్యర్థాల నిర్వహణలో అనుసరించాల్సిన నిబంధనలు, బాధ్యతలపై హోటళ్లు, రెస్టారెంట్ల నిర్వాహకులకు వివరంగా అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా ప్రధానంగా కింది అంశాలపై వివరించారు:

1. వ్యర్థాల వేరు చేయడం (ఔుర్వ ూవస్త్రతీవస్త్రఘ్ఱశీఅ):లి

వ్యర్థాలను ఉత్పత్తి చేసే సంస్థలు, వ్యక్తులు తమ బాధ్యతలను గుర్తించి, వ్యర్థాలను ఉత్పత్తి అయిన ప్రదేశంలోనే నిర్దేశించిన విభాగాల ప్రకారం వేరు చేయాల్సిన ఆవశ్యకతను వివరించారు.

2. ప్రాంగణంలోనే వ్యర్థాల శుద్ధి (ూఅ-ంఱ్వ ఔుర్వ



ూతీశీఎవంంఅఅస్త్ర):లి

తడి వ్యర్థాలను సంబంధిత హోటళ్లు, రెస్టారెంట్ల ప్రాంగణాల్లోనే శాస్త్రీయ పద్ధతుల్లో శుద్ధి చేసేందుకు అందుబాటులో ఉన్న వివిధ సాంకేతిక పరిజ్ఞానాలు, పద్ధతుల గురించి వివరించారు.

3. ప్రాంగణం వెలుపల వ్యర్థాల శుద్ధి (ూటట-ంఱ్వ ఔుర్వ ూతీశీఎవంంఅఅస్త్ర):లి

అధీకృత వ్యర్థాల నిర్వహణ కేంద్రాల ద్వారా వ్యర్థాలను శాస్త్రీయ పద్ధతిలో సేకరించడం, రవాణా చేయడం, శుద్ధి చేయడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు.

4. తప్పనిసరి రిజిస్ట్రేషన్ (మీుఅఎఘ్శీతీఎ =వస్త్రఱర్తీఘ్ఱశీఅ):లి

హోటళ్లు, రెస్టారెంట్ల నిర్వాహకులు జూజదీ పోర్టల్ ద్వారా తప్పనిసరిగా నమోదు చేసుకోవాల్సిన అవసరం, రిజిస్ట్రేషన్ ప్రక్రియ మరియు సంబంధిత మార్గదర్శకాలపై వివరించారు.

ఈ అవగాహన కార్యక్రమాల ప్రధాన ఉద్దేశ్యం ఘన వ్యర్థాల నిర్వహణలో భాగస్వాములైన అన్ని వర్గాల భాగస్వామ్యాన్ని పెంపొందించడం, బాధ్యతాయుతమైన వ్యర్థాల నిర్వహణ పద్ధతులను ప్రోత్సహించడం, ూఔవీ నిబంధనలు--2026 అమలును సమర్థవంతం చేయడం మరియు మున్సిపల్ వ్యర్థాల నిర్వహణ వ్యవస్థపై భారాన్ని తగ్గించడం.

ఈ సందర్భంగా జవీజ అధికారులు హోటళ్లు, రెస్టారెంట్లు మరియు ఇతర బల్క్ వేస్ట్ జనరేటర్లు (దీబశ్రీఎ ఔుర్వ +వఅవతీఘ్శీతీం) తప్పనిసరిగా వ్యర్థాలను మూల స్థాయిలోనే వేరు చేయడం, శాస్త్రీయ పద్ధతుల్లో శుద్ధి చేయడం, సకాలంలో రిజిస్ట్రేషన్ చేసుకోవడం వంటి చర్యలు చేపట్టాలని సూచించారు.

శుభ్రమైన, పచ్చదనంతో కూడిన, సుస్థిరమైన సైబరాబాద్ నిర్మాణం కోసం అందరం కలిసికట్టుగా కృషి చేద్దాం!

కరీంనగర్ లో బిజెపి మహా పాదయాత్రకు ప్రజాదరణ అపూర్వం.. రాబోయేది బిజెపి ప్రభుత్వమే:

బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు
90 సీట్లు గెలుస్తామంటున్న కాంగ్రెస్‌కు.. ఆ 90 స్థానాల్లో డిపాజిట్లు గల్లంతవుతాయనే భయం పట్టుకుంది.
గతంలో బీఆర్ఎస్ 'మోసగాడు' సినిమా లాగా పాలిస్తే.. నేడు కాంగ్రెస్ 'మోసగాళ్లకు మోసగాడు' లాగా వ్యవహరిస్తోంది.
బిజెపి ఎదుగుదలను అడ్డుకునేందుకు అసదుద్దీన్ ఒవైసీ మధ్యవర్తిత్వంతో కాంగ్రెస్, బీఆర్ఎస్ ఒక్కటవుతున్నాయి.
కేంద్రం ఇప్పటివరకు తెలంగాణకు రూ. 13 లక్షల కోట్ల నిధులు అందించింది.
కాంగ్రెస్ సర్కారు డీపీఆర్, "ఓ అండ్ ఎం (ూ&వీ) వివరాలు" సరిగ్గా పంపకుండా మెట్రో ప్రాజెక్టుపై కేంద్రంపై నెపం వేయడం తగదు.

హైదరాబార్ నవంబర్ 24 జన తెలంగాణ

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ గారి నేతృత్వంలో నిన్న కరీంనగర్‌లో నిర్వహించిన మహా పాదయాత్రకు ఉమ్మడి జిల్లా ప్రజలు, వేలాది మంది కార్యకర్తలు బ్రహ్మరథం పట్టారని బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు పేర్కొన్నారు. మంగళ వారం రోజు బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో హైదరాబాద్‌లో కేంద్ర హోంమంత్రి అమిత్ షా గారి నేతృత్వంలో నిర్వహించిన కార్యక్రమంతో పాటు, అనంతరం నిర్మల్ జిల్లాలో జరిగిన బీజేపీ పాదయాత్రలోనూ భారీ వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి కార్యక్రమాలను అఖండ విజయవంతం చేసిన విషయాన్ని గుర్తుచేశారు. నిన్న కరీంనగర్ గడ్డపై నుంచి బిజెపి జాతీయ అధ్యక్షులు నితిన్ నబీన్ తెలంగాణలో రాబోయేది బిజెపి ప్రభుత్వమేనని స్పష్టమైన సందేశం ఇచ్చారని గుర్తుచేశారు.

బిజెపి కార్యక్రమాలకు వస్తున్న అపూర్వ ప్రజాస్పందన చూసి కాంగ్రెస్ నాయకుల్లో అసహనం పెరిగిందని రాంచందర్ రావు విమర్శించారు. రాబోయే ఎన్నికల్లో 90 సీట్లు గెలుస్తామని సీఎం రేవంత్ రెడ్డితో సహా కాంగ్రెస్ నేతలు బీరాలు పలుకుతున్నారని, కానీ వాస్తవానికి 90 సీట్లలో కాంగ్రెస్‌కు డిపాజిట్లు గల్లంతవుతాయనే భయం వారిని వెంటాడుతోందని వ్యాఖ్యానించారు. గతంలో 'మోసగాడు' సినిమా లాగా బీఆర్ఎస్ రాష్ట్రాన్ని పాలిస్తే, నేడు 'మోసగాళ్లకు మోసగాడు' లాగా కాంగ్రెస్ పాలన సాగిస్తోందని ఎద్దేవా చేశారు. తెలంగాణలో బిజెపి ఎదుగుదలను అడ్డుకోవడానికి అసదుద్దీన్ ఒవైసీ మధ్యవర్తిత్వంతో కాంగ్రెస్, బీఆర్ఎస్ ('కొడంగల్ టిల్లు', 'ట్విట్టర్ టిల్లు') రెండూ ఒక్కటవుతున్నాయని ఆయన ఆరోపించారు. బిజెపి అధికారంలోకి వస్తే తమ అవినీతి సాగదన్న భయమే ఆ రెండు పార్టీలను కలుపుతోందని, తెలంగాణలో రాబోయేది బిజెపి ప్రభుత్వమేనని.. అవినీతి రహిత, సుపరిపాలన అందిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

కృష్ణా జలాల వాటాపై కాంగ్రెస్, బీఆర్ఎస్‌ల దోబూచులాట:

తెలంగాణకు రావాల్సిన 512 టీఎంసీల కృష్ణా జలాల వాటాకు బదులుగా, గతంలో కేవలం 299 టీఎంసీలకే కేసీఆర్ సంతకం పెట్టి ఎందుకు అంగీకరించారో సమాధానం చెప్పాలని బీఆర్ఎస్ ను బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడుఎన్. రాంచందర్ రావు ప్రశ్నించారు. రాష్ట్రానికి రావాల్సిన కృష్ణా జలాల వాటా విషయంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు రెండూ అన్యాయం చేశాయని మండిపడ్డారు.



తెలంగాణకు కేంద్రం రూ. 13 లక్షల కోట్ల నిధులు:

కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం తెలంగాణకు ఏమి ఇచ్చిందంటూ గతంలో తప్పుడు ప్రచారం చేసిన కేసీఆర్, ప్రజలు ఇచ్చిన తీర్పుతో ఫామ్‌హౌస్‌కే పరిమితమయ్యారని రాంచందర్ రావు వ్యాఖ్యానించారు. ఇప్పుడు అదే తరహాలో కేంద్ర ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి కూడా ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని, భవిష్యత్తులో అదే పరిస్థితి ఎదురవుతుందని హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు ఇప్పటివరకు సుమారు రూ. 13 లక్షల కోట్ల నిధులు ఇచ్చిందని గణాంకాలతో సహా వివరించారు. పేదలకు 5 కిలోల ఉచిత బియ్యం, వేల కిలోమీటర్ల జాతీయ రహదారుల నిర్మాణం, వరంగల్ కోచ్ ఫ్యాక్టరీ పునరుద్ధరణ, వరంగల్ మరియు ఆదిలాబాద్ డిఫెన్స్ ఎయిర్‌పోర్టులు, ములుగులో గిరిజన సెంట్రల్ యూనివర్సిటీ, బీబీనగర్‌లో ఎయిమ్స్ (ూ××మీ), జహీరాబాద్ నిమ్జ్ (చీ×వ్గీ), వరంగల్ పీఎం మిత్ర టెక్స్‌టైల్ పార్క్, 3,000 మెగావాట్ల సౌర విద్యుత్ అనుమతులు, రామగుండం ఫర్టిలైజర్ కార్పొరేషన్ (=ఖీజూ) పునరుద్ధరణ వంటి ఎన్నో ప్రతిష్టాత్మక ప్రాజెక్టులను కేంద్రం అందించిందని తెలిపారు. మరోవైపు, రాష్ట్రంలోని నిధులన్నీ కేవలం కొడంగల్ నియోజకవర్గానికే మళ్లిస్తున్నారంటూ స్వయంగా కాంగ్రెస్ ఎమ్మెల్యేలే ఆరోపిస్తున్న విషయాన్ని రాంచందర్ రావు ప్రస్తావించారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు ఏమి చేసిందని ప్రశ్నించే ముందు, రాష్ట్రంలోని ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ అభివృద్ధికి మంత్రులు చేసిన కృషి ఏమిటో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

హైదరాబాద్ మెట్రో ప్రాజెక్టు విస్తరణకు కేంద్ర నిధులు కోరే ముందు, రాష్ట్ర ప్రభుత్వం సంబంధిత మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖ ద్వారా నిర్ణీత ఫార్మాట్‌లో డీపీఆర్ (ణూ=), ఆపరేషన్స్ అండ్ మెయింటెనెన్స్ (ూ&వీ) వివరాలను స్పష్టంగా సమర్పించాలని రాంచందర్ రావు సూచించారు. అవసరమైన ప్రతిపాదనలు సక్రమంగా పంపకుండా కేంద్ర ప్రభుత్వంపై నెపం నెట్టడం సరికాదని అన్నారు. 'పంతులు లగ్నం పెడితే పెళ్లికొడుకే తాళి కట్టాలి' అన్న చందంగా, రాష్ట్ర ప్రభుత్వం తన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని హితవు పలికారు. మరోవైపు, రాష్ట్రంలో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమయంలో, రూ.30 నుంచి 40 కోట్ల ప్రజాధనంతో 'భారత్ సమ్మిట్' నిర్వహిస్తూ, దేశ వ్యతిరేక వ్యాఖ్యలు చేసేవారిని ఆహ్వానించడం దురదృష్టకరమని ఆయన విమర్శించారు.

సబ్-రీజినల్ పార్టీ స్థాయికి కాంగ్రెస్.. జాతీయ రాజకీయాల్లో ప్రాభవం కోల్పోతున్న హస్తం పార్టీ!

దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ జాతీయ పార్టీగా తన ప్రాభవాన్ని కోల్పోయి, అనేక రాష్ట్రాల్లో ఇతర పార్టీల పొత్తులపై ఆధారపడే స్థితికి దిగజారిందని ఎన్. రాంచందర్ రావు విమర్శించారు. ఉత్తరప్రదేశ్, తమిళనాడు, కేరళం వంటి రాష్ట్రాల్లో ప్రాంతీయ పార్టీల మద్దతుతో రాజకీయంగా పబ్బం గడుపుకుంటున్న కాంగ్రెస్ నేతలు, మరోవైపు రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేస్తామని చెప్పడం హాస్యాస్పదమని వ్యాఖ్యానించారు. రాబోయే రోజుల్లో తెలంగాణతో పాటు కర్ణాటకలోనూ కాంగ్రెస్ రాజకీయ భవిష్యత్తుపై ప్రజల తీర్పు స్పష్టమవుతుందని అన్నారు.

గతంలో పెద్ద నోట్ల రద్దు (డీమానిటైజేషన్) నిర్ణయాన్ని కూడా కాంగ్రెస్ తీవ్రంగా వ్యతిరేకించిందని రాంచందర్ రావు విమర్శించారు. అయితే ఈ నిర్ణయంతో నక్సలైట్ ఉద్యమానికి ఆర్థిక మూలాలు దెబ్బతిన్నాయని, ఆయుధాల సరఫరా వ్యవస్థ బలహీనపడటంతో నక్సలిజం, ఉగ్రవాద కార్యకలాపాలు క్రమంగా క్షీణించాయని పేర్కొన్నారు. లొంగిపోయిన నక్సలైట్లు సైతం ఈ విషయాలను వెల్లడిస్తున్నారని తెలిపారు. మోదీ ప్రభుత్వం తీసుకొచ్చిన ఆర్థిక సంస్కరణలతో భారత ఆర్థిక వ్యవస్థకు కొత్త బలం చేకూరిందని, బంగారం దిగుమతుల నియంత్రణ సహా పలు నిర్ణయాలు ఆర్థిక స్థిరత్వానికి దోహదపడ్డాయని అన్నారు. నేడు ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థగా భారత్ నిలుస్తోందని, ఐఎంఎఫ్, ప్రపంచ బ్యాంకు సైతం భారత వృద్ధిని గుర్తిస్తున్నాయని పేర్కొన్నారు. మరోవైపు భారత్ ఆర్థిక వ్యవస్థపై రాహుల్ గాంధీ విదేశీ గడ్డపై విమర్శలు చేస్తుంటే, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మాత్రం భారత ఆర్థిక వృద్ధిని ప్రశంసించారని వ్యాఖ్యానించారు.

ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (ూ×=) అనేది పూర్తిగా భారత ఎన్నికల సంఘానికి (జుజ×) సంబంధించిన స్వతంత్ర రాజ్యాంగ ప్రక్రియ తప్ప, ఇందులో కేంద్ర ప్రభుత్వానికి ఎలాంటి సంబంధం లేదని శ్రీ రాంచందర్ రావు స్పష్టం చేశారు. సవరణ జాబితాలో పొరపాటున పేర్లు తొలగించబడిన అర్హులైన ఓటర్లు ఆన్‌లైన్ ద్వారా లేదా "ఫామ్-6,7,8 దరఖాస్తుల ద్వారా పేర్ల నమోదు, మార్పులు, అభ్యంతరాలను పరిష్కరించుకోవచ్చని, దరఖాస్తుల ద్వారా తమ పేర్లను తిరిగి నమోదు చేసుకోవచ్చని సూచించారు. అలాగే 2002 ఓటర్ల జాబితా ఆధారంగా లేదా ఎన్నికల సంఘం సూచించిన 12 రకాల గుర్తింపు కార్డులను చూపించి కొత్త ఓటర్లు నమోదు చేసుకునే అవకాశం ఉందని, ఇంత పారదర్శకంగా జరుగుతున్న ప్రక్రియపై కాంగ్రెస్ నేతలు అనవసర రాద్ధాంతం చేయడం సరికాదని హితవు పలికారు.

బిజెపిలో చేరికలు :

ఈ సందర్భంగా కోదాడకు చెందిన ఎంబీఏ గ్రాడ్యుయేట్, సామాజిక కార్యకర్త శ్రీమతి లావణ్య గారు తన కుటుంబ సభ్యులు, అనుచరులతో కలిసి బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు గారి సమక్షంలో భారతీయ జనతా పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా.ఎన్. గౌతం రావు , బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు మాధవి పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి, మీడియా ఇంచార్జ్ ఎన్.వి. సుభాష్ గారు, ఎస్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు రవి నాయక్, మీడియా ప్యానలిస్ట్ రాజు ముదిరాజ్ గారు, తదితరులు పాల్గొన్నారు.

అలాగే, ఈ సందర్భంగా ఎన్. రాంచందర్ రావు రాష్ట్ర ప్రజలందరికీ కార్తీక పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. హైదరాబాద్ ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో జరిగిన గురునానక్ దేవ్ జీ 557వ జయంతి వేడుకల్లో తాను పాల్గొన్నట్లు పేర్కొంటూ, తెలంగాణలోని సిక్కు సోదరులందరికీ ప్రకాష్ పర్వ్ శు భాకాంక్షలు తెలియజేశారు.

మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం

కూకట్పల్లి నవంబరు 24 జన తెలంగాణ

మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వజ్రేష్ యాదవ్ గారి ఆధ్వర్యంలో మంగళవారం రోజు బ్లాక్ అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు, మున్సిపల్ అధ్యక్షులు మరియు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యవర్గ సభ్యులతో ముఖ్య సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశానికి రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్ , ూజజ వైస్ ప్రెసిడెంట్ కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ బండి రమేష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ...

కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి నాయకుడు, ప్రతి కార్యకర్త సమన్వయంతో పనిచేయాలని సూచించారు. పార్టీ అధిష్టానం అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. బ్లాక్, డివిజన్, మున్సిపల్ స్థాయిల్లో పార్టీని మరింత బలోపేతం చేయడంతో పాటు ప్రజా సమస్యల



పరిష్కారానికి నిరంతరం కృషి చేయాలని అన్నారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి ప్రతి ఒక్కరూ ఐక్యంగా కృషి చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు, ణజజ కార్యవర్గ సభ్యులు, పార్టీ సీనియర్ నాయకులు పలువురు



కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా ఇండియన్ రైల్వేస్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సిగ్నల్ ఇంజనీరింగ్ అండ్ టెలికమ్యూనికేషన్స్ (ఇరిసెట్)

సిగ్నలింగ్ టెలికమ్యూనికేషన్ టెక్నాలజీ 69 వ వార్షిక దినోత్సవం



హైదరాబాద్ నవంబర్ 24 జన తెలంగాణ

69 వ వార్షిక దినోత్సవాన్నిఘనంగా జరుపుకున్న ఇండియన్ రైల్వేస్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సిగ్నల్ ఇంజనీరింగ్ అండ్ టెలికమ్యూనికేషన్స్ (ఇరిసెట్)

సిగ్నలింగ్ టెలికమ్యూనికేషన్ టెక్నాలజీ శిక్షణలో ప్రత్యేకత కలిగిన ఇండియన్ రైల్వేస్ యొక్క ప్రముఖ కేంద్రీకృత శిక్షణ సంస్థ అయిన ఇండియన్ రైల్వేస్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సిగ్నల్ ఇంజనీరింగ్ & టెలికమ్యూనికేషన్స్, (ఇరిసెట్), ఈరోజు అనగా నవంబర్ 24, 2026న 69వ వార్షిక దినోత్సవాన్ని జరుపుకుంది.

ఈ కార్యక్రమంలో రైల్వే బోర్డు సభ్యులు (ఇన్ఫ్రాస్ట్రక్చర్) వివేక్ కుమార్ గుప్తా ; దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ శ్రీ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ; రైల్వే బోర్డు అదనపు సభ్యులు (టెలికాం) శైలేష్ గుప్తా, ఇరిసెట్ డైరెక్టర్ జనరల్ పియూష్ కుమార్ గుప్తా, ఇతర సీనియర్ అధికారులు, అధ్యాపక బృందం శిక్షణార్థులు కూడా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా రైల్వే బోర్డు సభ్యులు (మౌలిక సదుపాయాలు)వివేక్ కుమార్ గుప్తా మాట్లాడుతూ, గత కొన్నేళ్లుగా రైల్వే సిగ్నలింగ్ మరియు టెలికమ్యూనికేషన్స్ రంగాలలో జరిగిన గణనీయమైన అభివృద్ధి, రైలు కార్యకలాపాలను మరింత సురక్షితంగా, విశ్వసనీయంగా మరియు సమర్థవంతంగా మార్చడంలో దోహదపడిందని ప్రముఖంగా ప్రస్తావించారు. రైల్వే ఇంజనీరింగ్ అనేది నిరంతరం అభివృద్ధి చెందుతున్న రంగమని, వర్ధమాన సాంకేతికతలకు అనుగుణంగా ఉండటానికి నిరంతరం నేర్చుకోవడం మరియు తిరిగి నేర్చుకోవడం అవసరమని ఆయన పేర్కొన్నారు. అంతేకాకుండా, స్వదేశీ ఆటోమేటిక్ ట్రైన్ ప్రొటెక్షన్ సిస్టమ్ - కవచ్ను అభివృద్ధి చేసి, విజయవంతంగా అమలు చేసిన బాధ్యతను స్వీకరించినందుకు ఆయన ఎస్&టి విభాగాన్ని ప్రశంసించారు. అత్యాధునిక సాంకేతికతలలో సిబ్బందికి నైపుణ్యాభివృద్ధి కల్పించడంలో మరియు వివిధ విభాగాల భాగస్వాములకు కవచ్చై శిక్షణ ఇవ్వడంలో ఇరిసెట్ పోషించిన పాత్రను కూడా ఆయన అభినందించారు .

ఈ కార్యక్రమంలో దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ శ్రీ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ సభను ఉద్దేశించి మాట్లాడుతూ, ఏడు దశాబ్దాలకు పైగా రైల్వే వ్యవస్థను సజీవంగా మరియు సురక్షితంగా పనిచేసేలా ఉంచే మేధావులకు శిక్షణ ఇవ్వడంలో ఐఆర్ఐఎస్ఈటీ (ఇరిసెట్) కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు. ఆయన ఆ సంస్థ యొక్క శిక్షణా కార్యక్రమాలను, విభిన్న రకాల కోర్సులను ప్రశంసించారు. అంతేకాకుండా, అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలకు అనుగుణంగా ఉండేందుకు, క్షేత్రస్థాయిలో పనిచేస్తున్నప్పుడు కూడా శిక్షణార్థులు నిరంతరం తమ నైపుణ్యాలను మరియు జ్ఞానాన్ని మెరుగుపరుచుకోవాలని ఆయన కోరారు.

రైల్వే బోర్డు అదనపు సభ్యులు (టెలికాం) శైలేష్ గుప్తా మాట్లాడుతూ, దేశం ఆశిస్తున్న లక్ష్యాలను సాధించేందుకు వినూత్న పరిష్కారాలను అన్వేషించడంతో పాటు, అత్యుత్తమ పనితీరును సాధించేందుకు అనుకూలమైన వాతావరణాన్ని కల్పించాల్సిన అవసరం ఉందని నొక్కిచెప్పారు. మౌలిక సదుపాయాల కల్పన, నిర్వహణ కోసం మునుపెన్నడూ లేని విధంగా మూలధన వ్యయంపెట్టుబడి వ్యయానికి తగినట్లుగా, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాలను సమర్థవంతంగా అమలు చేసేందుకు అవసరమైన నైపుణ్యాలను సిగ్నలింగ్ & టెలికమ్యూనికేషన్ (ఎస్ & టి) ఇంజినీర్లు అభివృద్ధి చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు

అంతకుముందు, ఇరిసెట్ డైరెక్టర్ జనరల్ పీయూష్ కుమార్ గుప్తా సభికులకు స్వాగతం పలికి, సంస్థ వార్షిక నివేదికను సమర్పించారు. 2025 నవంబర్ నుంచి 2026 అక్టోబర్ వరకు మొత్తం 261 శిక్షణా కోర్సులను నిర్వహించడం ద్వారా రికార్డు స్థాయిలో 7,127 మంది శిక్షణార్థులకు శిక్షణ అందించినట్లు ఆయన వివరించారు. ఈ ఏడాది కూడా కవచ్ వ్యవస్థపై శిక్షణ సంస్థ ప్రధాన కార్యక్రమంగా కొనసాగిందని, ఇందులో భాగంగా 3,190 మంది రైల్వే సిబ్బందికి శిక్షణ అందించినట్లు ఆయన తెలియజేశారు.

అనంతరం రైల్వే బోర్డు సభ్యులు (ఇన్ఫ్రాస్ట్రక్చర్) వివేక్ కుమార్ గుప్తా ఈ సంవత్సరంలో నిర్వహించిన ప్రారంభ(ఇనీషియల్) శిక్షణా కోర్సుల్లో ప్రతిభ కనబరిచిన టాపర్లకు అకాడమిక్ బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ప్రముఖుల చేతుల మీదుగా సాంకేతిక పత్రిక 'జ్ఞానదీప్' ఆవిష్కరించబడింది. వార్షికోత్సవ వేడుకలు ఉత్సాహభరితమైన సాంస్కృతిక కార్యక్రమాలతో ఘనంగా ముగిశాయి.

గుర్తు తెలియని ప్రాంతంలో నిల్వ చేసిన బెల్లాన్ని స్వాధీనం..

486 కేజీల బెల్లం సీజ్.

హైదరాబాదు నవంబర్ 26 జన తెలంగాణ

హైదరాబాదు నుంచి నాగర్ కర్నూల్ జిల్లా ప్రాంతానికి అక్రమంగా తరలి వెళ్లిన బెల్లాన్ని గుర్తుతెలియని వ్యక్తులు ఒకచోట నిల్వ చేశారనే సమాచారం మేరకు ఎక్సైజ్ స్టేట్ టాస్క్ ఫోర్స్ టీం బి...సి ఐ గణపతి రెడ్డి సిబ్బంది కలిసి వెళ్లి బెల్లాన్ని స్వాధీనం చేసుకున్నారు.



27 కాటన్ లలో నిల్వ చేసినటువంటి 486 కేజీల బెల్లం తో పాటు ఐదు కేజీల కాలాన్ని స్వాధీనం చేసుకున్నట్లు సిఐ గణపతి రెడ్డి తెలిపారు.

బెల్లాన్ని తెలకపల్లి ఎక్సైజ్ స్టేషన్లో అప్పగించినట్లు సిఐ పేర్కొన్నారు.

పట్టుకున్నటువంటి బెల్లం విలువ రూ. ఐదు లక్షల మేర ఉంటుందని అంచనా వేశారు.

RNI NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
బుధవారం నవంబర్ 25, 2026

ఆదివాసి హక్కుల పోరాట సమితి (తుడుం దెబ్బ) దమ్మపేట మండల నూతన కమిటీ ఎన్నిక

మండల అధ్యాక్సులు-పర్షిక మరేష్
మండల మహిళా అధ్యక్షులు-కారం రత్నా కుమారి
అధికార ప్రతినిధి-యట్లా మంగారావు
ఉపాధ్యాక్సులు-రావుల ప్రసాద్
ప్రధాన కార్యదర్శి-ఈసం వెంకటేశ్వర్లు
కార్యదర్శి -మడకం ప్రసాద్
ట్రెజరర్ -సోయం వెంకటేష్
సహాయ కార్యదర్శి-వాడే శ్రీను
గౌరవ అధ్యక్షులు-పూచి ప్రసాద్
గౌరవ అధ్యక్షులు-నారం వెంకటేశ్వర్లు
సలహా దారులు-గుజ్జుల చెన్నారావు
కార్యవర్గ సభ్యులు-ఊకె రాంబాబు,కాటం ప్రసాద్,పాండ్ల మంగరాజు,గొట్టే నాగేశ్వరావు, ముత్యాల రవి,బేతం ముత్తేశ్వరరావు.
పాత కమిటీ సభ్యులు
సున్నం శ్రీను,కొయ్యల ప్రసాద్,యట్లా శివ జిల్లా బాడీలోకి తీసుకోవడం తీసుకున్నారు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం ఆదివాసి హక్కుల పోరాట సమితి నూతన మండల కమిటీని రాష్ట్ర ఉపాధ్యక్షులు బండారు సూర్యనారాయణ,జిల్లా ప్రధాన కార్యదర్శి



నారం పోతురాజు,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తంబళ్ల రవి,జిల్లా నాయుకులు పాయం నరసింహారావు ఆధ్వర్యంలో మంగళవారం దమ్మపేట మండలం గుత్తావారిగూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగినది,ఆదివాసి హక్కులు,చట్టాలు,జీవోలను కాపాడుకునే బాధ్యత ఆదివాసీలపై ఉన్నదని, ఆదివాసీలపై జరుగుతున్న దాడులను,అన్యాయాల్ని తీవ్రంగా ఖండించాలని,అలాగే పోడు భూముల విష్యం లో ఆదివాసీల తరుపున ఉద్యమం చేయడానికి నూతన కమిటీ సిద్ధంగా ఉండాలని పిలుపునివ్వడం జరిగినది.

ఇబ్రహీంపూర్ లో లబ్ధిదారులకు పింఛన్ పత్రాల పంపిణీ

చేగుంట మండలం ఇబ్రహీంపూర్ గ్రామంలో పింఛన్ పత్రాల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.
తెలంగాణ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాల్లో భాగంగా అర్హులైన లబ్ధిదారులకు పింఛన్ పత్రాలు పంపిణీ చేశారు. గ్రామ సర్పంచ్ కోమాండ్ల జ్యోతి, ఉపసర్పంచ్ చౌదరి శ్రీనివాస్ చేతుల మీదుగా లబ్ధిదారులకు పత్రాలు అందజేశారు.



ప్రజా ప్రభుత్వం ఒంటరి మహిళలు, వితంతువులు, దివ్యాంగుల సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛన్ అందేలా చర్యలు తీసుకుంటుందని ఈ సందర్భంగా సర్పంచ్ తెలిపారు.
పింఛన్ పత్రాలు అందుకున్న లబ్ధిదారులు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో కార్యదర్శి మాధవి, వార్డు సభ్యులు రాజు, నవీన్, గ్రామ ప్రజలు, ప్రజా ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కుల వివక్షను ప్రోత్సహించే కార్యక్రమాలపై చర్యలు తీసుకోవాలి

ప్రభుత్వానికి న్యాయవాది సుంకర నరేష్ వినతి



కుల పేర్లు, కుల గుర్తింపు చిహ్నాలు, కులాన్ని సూచించే నినాదాలతో బహిరంగంగా కుల గుర్తింపును ప్రచారం చేయడాన్ని నియంత్రించేందుకు తెలంగాణ ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని ప్రముఖ న్యాయవాది, సామాజిక కార్యకర్త సుంకర నరేష్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కులం పేరుతో నిర్వహించే సమావేశాలు, ర్యాలీలు, సమూహ సమావేశాలతో పాటు కార్తీక మాసంలో నిర్వహించే కుల ఆధారిత వన భోజనాలపైనా నియంత్రణ విధించాలని కోరారు. రాజ్యాంగంలోని సమానత్వం, సౌభ్రాతృత్వం, సామాజిక న్యాయం వంటి విలువలకు అనుగుణంగా సమాజ నిర్మాణం జరగాలని తన వినతి పత్రంలో పేర్కొన్నారు. కొంత మంది వ్యక్తులు, సంస్థలు కులాల పేర్లతో బహిరంగ సమావేశాలు నిర్వహించడం, ప్రైవేటు వాహనాలపై కుల పేర్లు, పదాలు, గుర్తింపు చిహ్నాలను ప్రదర్శించడం ద్వారా కులతత్వాన్ని ప్రోత్సహిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా కార్తీక మాసంలో వన భోజనాల పేరుతో కుల సంఘాలు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తూ, కుల గుర్తింపులను బహిరంగంగా ప్రదర్శిస్తున్నాయని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పోలీసు రికార్డులు, ప్రథమ సమాచార నివేదికల్లో ఎఫ్ఐఆర్‌లు కులానికి సంబంధించిన వివరాలను నమోదు చేసే విధానాన్ని కూడా ప్రభుత్వం తక్షణం రద్దు చేయాలన్నారు. ప్రభుత్వ ఉన్నతాధికారులు కుల ఆధారిత కార్యక్రమాలకు హాజరయ్యే అంశంపై కూడా తగిన మార్గదర్శకాలు రూపొందించాలని విజ్ఞప్తి చేశారు. రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా సమానత్వం, గౌరవం, సౌభ్రాతృత్వం, సామాజిక న్యాయాన్ని పరిరక్షించేలా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం, గుజరాత్ ప్రభుత్వాలు ఈ విధంగా ఉత్తర్వులు జారీ చేశాయని గుర్తు చేసారు

బిజెపి ఓబీసీ మోర్చా కరీంనగర్ జిల్లా నూతన కార్యవర్గం ఏర్పాటు..

కరీంనగర్ నవంబర్ 24 జన తెలంగాణ
భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా నూతన కరీంనగర్ జిల్లా కమిటీ ని మంగళవారం రోజు జిల్లా అధ్యక్షులు ఆకుల రాజేందర్ ప్రకటించారు. కరీంనగర్ పార్లమెంటు సభ్యులు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ ,బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచంద్ర రావు బిజెపి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు సాయిని మల్లేశం , ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు గంధమల్ల ఆనంద్ సూచన మేరకు నూతన కమిటీని ఏర్పాటుచేసినట్టు జిల్లా అధ్యక్షులు ఆకుల రాజేందర్ తెలిపారు. ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలో బీసీని ముఖ్యమంత్రి చేయాలని సంకల్పంతో ,బీసీల ఐక్యత బిజెపి ఓబీసీ మోర్చా బలోపేతం కోసం , భారతీయ జనతా పార్టీ పటిష్టత కోసం నూతన ఓబిసి జిల్లా కార్యవర్గం పనిచేయాలని ఆకుల రాజేందర్ సూచించారు .బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులుగా
మియ్యపురం లక్ష్మనచారి
వంగల రవిగోపాల్ ,ఎర్రోజు లక్ష్మన్ ,జక్కుల శంకర్ , నరాల రాజశేఖర్ ,కొయ్యడ అశోక్ యాదవ్ ,ప్రధాన కార్యదర్శులుగా కడార్ల రతన్ కుమార్ , గర్దాస్ సతీష్ కొక్కర్ల మల్లేష్ యాదవ్ కార్యదర్శులుగా మచికట్ల మల్లేష్, ముత్యాల రవీందర్ ,బత్తిని మహేష్ ,బత్తిని స్వామి గౌడ్ ,వొడ్నాల చంద్రిక ,
పెరూరి అశ్విని కోశాధికారిగా
ఎర్రోజు రఘు , మీడియాసెల్ కన్వీనర్ గా ఇంగ్లె ప్రభాకర్ కో-కన్వీనర్ గా సారంపల్లి రాజు మన్ కీ బాత్ కన్వీనర్ గా కొత్తకొండ దీపక్ ,కో-కన్వీనర్ బండారి శ్రీనివాస్ లాభార్థి ప్రముఖ్ గా అటికం రాంచంద్రం
సభ్యులు గా పొనగంటి రవికుమార్ చిందం ఆంజనేయులు ,పండారి కొమురయ్య గౌడ్ నడికూడ కుమార్ ,బాగోజి గంగదారచారి
మండల సాయిబాబా యాదవ్ దాసరి రవి ,సమ్మిల్ల విజేందర్
రాపెల్లి శ్రీనివాస్ ,గుర్రం సురేష్ గౌడ్ తదితరులు నియమితులయ్యారు.

17 డిఫెన్స్ మద్యం బాటిళ్ల పట్టివేత..

ఇద్దరి అరెస్ట్..



హైదరాబాదు నవంబర్ 24 జన తెలంగాణ
సైబరాబాద్ ఎన్ఫోర్స్మెంట్ టీం సీఐ సూర కృష్ణ సిబ్బంది కొంపెల్లి చౌరస్తాలో ఏడు డిఫెన్స్ మద్యం బాటిల్లను స్వాధీనం చేసుకున్నారు.
ఏదోలకంటి సాయినాథ్ గౌడ్ (35) అనే వ్యక్తి వద్ద తొలు తగా ఏడు డిఫెన్స్ బాటిల్లను స్వాధీనం చేసుకొని ఈ బాటిల్స్ ఎక్కడి నుంచి తీసుకువచ్చా అని ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ టీం విచారించగా చంద్రమోహన్ రెడ్డి (45) అనే వ్యక్తి ఇంటి నుంచి తీసుకు వచ్చినట్లు నిందితుడు తెలపడంతో ఎన్ఫోర్స్మెంట్ టీం చంద్రమోహన్ రెడ్డి ఇంట్లో తనిఖీలు చేయగా మరో 10 బాటిల్లు డిఫెన్స్ మద్యం లభ్యమయ్యాయని సీఐ తెలిపారు .
పట్టుకున్న మద్యం బాటిల్స్ లో టీచర్స్ బ్లాక్ అండ్ వైట్ అమృత్ తో పాటు ఇతర రకాల మద్యం బాటిల్ ఉన్నాయి.
సాయినాథ్ గౌడు, చంద్రమోహన్ రెరెడ్డి లను అరెస్ట్ చేసి మద్యం బాటిల్లతో పాటు కొంపెల్లి ఎక్సైజ్ స్టేషన్లో అప్పగించినట్లు ఎన్ఫోర్స్మెంట్ సీఐ సూర కృష్ణ తెలిపారు.
మద్యం బాటిల్లను పట్టుకున్న అండ్ ఫోర్స్ మెంట్ టీమ్ ను అసిస్టెంట్ కమిషనర్ జి శ్రీనివాసరెడ్డి అభినందించారు.

ప్రతి ఇంటిని సందర్శించి చిన్నారులకు పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయాలి.

జిల్లాలో పల్స్ పోలియో
99.78 శాతం నమోదు.
డి ఎం అండ్ హెచ్ ఓ డా. పి. శ్రీనివాస్

హైదరాబాద్ నవంబర్ 24 జన తెలంగాణ
ఇంటింటి సందర్శన కార్యక్రమం లో భాగంగా ప్రతి చిన్నారులకు పులి చుక్కలు అందించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పి శ్రీనివాస్ సిబ్బందిని ఆదేశించారు.జిల్లాలో పల్స్ పోలియో కార్యక్రమం 99.78 శాతంగా నమోదయిందని వెల్లడించారు.
జిల్లాలో 0-5 సంవత్సరాల పిల్లలు :5,43,235 గాను 5,42,061 పిల్లలకు పోలియో చుక్కలు వేసి 99.78% పూర్తి చేయడం జరిగిందని , మిగతా 1184 చిన్నారులకు లక్ష్యం మేరకు ఇంటింటి సందర్శన సందర్భంలో భాగంగా పోలియో చుక్కలు తప్పక వేయాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు
అలాగే ప్రోగ్రామ్ ఆఫీసర్స్, సీనియర్ పబ్లిక్ హెల్త్ ఆఫీసర్స్, ఇతర అధికారులు పోలియో చుక్కలు వేసుకోని వారికోసం ఇంటింటిని సందర్శించి పర్యవేక్షణ చేస్తున్నారని తెలిపారు.
బన్సీలాల్ పేట్ ప్రాంతంలో స్వయంగా పల్స్ పోలియో చుక్కలు పొందిన చిన్నారులను స్వయంగా పరిశీలించటం జరిగిందని, అర్హులైన పిల్లలు ఏదో కారణంతో పోలియో చుక్కలు వేసుకొని వారిని గుర్తించి పోలియో చుక్కలు వారి ఇంటి దగ్గరనే వేయాలని వైద్య సిబ్బందికి సూచించారు. ఏ ఒక్క చిన్నారిని కూడా తప్పకూడదని , అర్హులైన పిల్లలకు పోలియో చుక్కలు వేసి 100% లక్ష్యాన్ని సాధించాలని సూచించారు.
అలాగే డి ఐ ఓ డా,శ్రీధర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తిలక్ నగర్ ప్రాంతశీ బతుకమ్మ కుంట ఏరియాలో సందర్శించి పల్స్ పోలియో కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.
ఇంకా పోలియో చుక్కలు వేసుకుని 1184 చిన్నారులకు కూడా పోలియో చుక్కలు అందించేందుకు వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, వాలంటీర్లు ఇంటింటి గృహ సందర్శన నిర్వహిస్తూ నూరు శాతం లక్ష్యాన్ని సాధించాలని సూచించారు.

ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం -- 10వ రోజు: సైబరాబాద్ పరిధిలోని మార్కెట్లు, వాణిజ్య వీధులు, షాపింగ్ ప్రాంతాల్లో విస్తృత పారిశుద్ధ్య కార్యక్రమం

సైబరాబాద్, నవంబర్ 24, జన తెలంగాణ
సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జవీజ) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమంలో భాగంగా 10వ రోజు -- మార్కెట్లు, వాణిజ్య వీధులు మరియు షాపింగ్ ప్రాంతాల పరిశుభ్రత కార్యక్రమాన్నిలి 24.11.2026 (మంగళవారం) నాడు శేరిలింగంపల్లి, కూకట్‌పల్లి, కుత్బుల్లాపూర్ జోన్ల పరిధిలో విస్తృతంగా నిర్వహించారు.
ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం మార్కెట్లు, వాణిజ్య వీధులు మరియు షాపింగ్ ప్రాంతాల్లో పరిశుభ్రతను మెరుగుపరచడం, పేరుకుపోయిన చెత్తను తొలగించడం, పారిశుద్ధ్య ప్రమాణాలను పెంపొందించడం మరియు వ్యాపారులకు పరిశుభ్రతపై అవగాహన కల్పించడం.
ఈ కార్యక్రమంలో భాగంగా మూడు జోన్ల పరిధిలో చేపట్టిన పారిశుద్ధ్య పనుల వివరాలు:
- 65 మార్కెట్లలోలి పారిశుద్ధ్య పనులు చేపట్టారు.
- 108 వాణిజ్య వీధులనులి శుభ్రపరిచారు.
- 5 షాపింగ్ కాంప్లెక్స్‌లలోలి పరిశుభ్రత పనులు నిర్వహించారు.
- మొత్తం 1,478 దుకాణాలనులి ఈ కార్యక్రమం పరిధిలోకి తీసుకువచ్చారు.
- వీటిలో 1,266 దుకాణాల్లోలి "నో బిన్ -- నో ట్రేడ్" విధానాన్ని అమలు చేశారు.
- పారిశుద్ధ్య నిబంధనలు పాటించని దుకాణాలకు సంబంధించి లి42 నోటీసులులి జారీ చేశారు.
నో బిన్ -- నో ట్రేడ్ విధానంలో భాగంగా ప్రతి దుకాణం తప్పనిసరిగా చెత్త బుట్టలను ఏర్పాటు చేసుకోవాలని, తడి మరియు పొడి చెత్తను వేర్వేరుగా సేకరించాలని, చెత్తను బాధ్యతాయుతంగా పారవేయాలని వ్యాపారులకు సూచించారు.
ఈ ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం ద్వారా ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందించడం, వ్యాపార సంస్థల్లో బాధ్యతాయుతమైన చెత్త నిర్వహణను ప్రోత్సహించడం మరియు మార్కెట్లు, వాణిజ్య ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచడం లక్ష్యంగా పెట్టుకున్నారు.
సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ నిరంతర పారిశుద్ధ్య కార్యక్రమాలు, వ్యర్థాల నిర్వహణ నిబంధనల కఠిన అమలు వ్యాపారులు, దుకాణదారులు, ప్రజల సహకారంతో పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన సైబరాబాద్ నిర్మాణానికి కట్టుబడి ఉంది.

కృష్ణా జలాలపై బీఆర్ఎస్, హరీష్ రావు చేస్తున్నది బూటకపు ప్రచారమే: ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి

హైదరాబాదు నవంబర్ 24 జన తెలంగాణ
హరీష్ రావు, కేటీఆర్ చేస్తున్న తప్పుడు ప్రచారాలు, బూటకపు లెక్కలపై భువనగిరి ఎంపీ, టీపీసీసీ మీడియా అండ్ పబ్లిసిటీ కమిటీ చైర్మన్ చామల కిరణ్ కుమార్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. ఎన్నికల్లో ఓడిపోయిన తర్వాత మూడేళ్లుగా ఫామ్‌హౌస్‌కే పరిమితమై బయటకు రాని కేసీఆర్ గురించి గొప్పలు చెబుతూ, ప్రభుత్వం మరియు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిపై తప్పుడు సమాచారంతో విమర్శలు చేయడం హాస్యాస్పదమన్నారు.
పాలమూరు--రంగారెడ్డి ప్రాజెక్టు విషయంలో గత బీఆర్ఎస్ పాలనలో తీసుకున్న నిర్ణయాలే దక్షిణ తెలంగాణ రైతులకు తీవ్ర నష్టం చేకూర్చాయని చామల విమర్శించారు. 2013లో జూరాల నుంచి నీరు తీసుకునేలా జీవో 72 రాగా, 2015లో జీవో 105 ద్వారా ప్రాజెక్టు సోర్స్‌ను శ్రీశైలానికి మార్చడం వల్ల లిఫ్టులు, పంపులు పెరిగి ప్రాజెక్టు అంచనా రూ.30 వేల కోట్ల పైచిలుకు నుంచి రూ.80 వేల కోట్ల పైచిలుకు చేరినా, ప్రాజెక్టును పూర్తి చేయలేదని ఎండగట్టారు. ఎస్ఎల్బీసీ, కల్వకుర్తి, నెట్టెంపాడు, భీమా, కోయిల్‌సాగర్ ప్రాజెక్టులను కూడా నిర్లక్ష్యం చేశారని, 2014కు ముందు ఉన్న సుమారు 80 వేల ఎకరాల భూసేకరణ తప్ప తమ హయాంలో పెద్దగా భూసేకరణ చేయలేదని నిలదీశారు.
కృష్ణా జలాల్లో 2015లోనే 299 టీఎంసీల తాత్కాలిక పంపిణీకి అంగీకరించిన విషయాన్ని గుర్తు చేస్తూ, 2019, 2020లలో జగన్ రెడ్డి గారితో ప్రగతిభవన్ సమావేశాలు, విందు భేటీల తర్వాత 2020లో రాయలసీమ లిఫ్ట్ జీవో 203 వచ్చినప్పుడు, 2020 ఆగస్టు 5న జరగాల్సిన అపెక్స్ కౌన్సిల్ సమావేశాన్ని ఎందుకు వాయిదా వేయించారో చెప్పాలని డిమాండ్ చేశారు. పల్నాడు వాటర్ గ్రిడ్‌కు సంబంధించిన జీవో 56 కూడా 2022 ఫిబ్రవరి 16నే వచ్చిందని, అన్ని విషయాలు కాగితాల మీద ఉన్నప్పటికీ ఇప్పుడే ప్రారంభమైనట్లు తప్పుడు ప్రచారం చేయడం సరికాదన్నారు.
తమ ప్రభుత్వానికి దోచుకునే అలవాటు, కమీషన్ల ఆలోచన లేదని స్పష్టం చేస్తూ, పాలమూరు--రంగారెడ్డికి జాతీయ హోదా సాధించేందుకు నిరంతరం ప్రశ్నిస్తున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో 2047 నాటికి తెలంగాణను 'త్రీ ట్రిలియన్ ఎకానమీ'గా తీర్చిదిద్ది, దేశాభివృద్ధిలో భాగస్వామిగా నిలబెట్టేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రాజెక్టుల పేరుతో దోపిడీకి పాల్పడిన బీఆర్ఎస్ నేతలు ఇకనైనా తప్పుడు ప్రచారాలు బంద్ చేయాలని హితవు పలికారు.

సెప్టిక్ ట్యాంక్‌లో విషవాయువులు..

క్లీనింగ్ కు దిగి ముగ్గురు మృతి
- రెస్క్యూ ఆపరేషన్ లో హైడ్రా

హైదరాబాద్ నవంబర్ 24 జన తెలంగాణ
సెప్టిక్ ట్యాంక్ శుభ్రం చేసేందుకు లోపలికి దిగిన ముగ్గురు కార్మికులు విషవాయువులు పీల్చి మృతి చెందిన విషాద ఘటన బాచుపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలోని దినేష్ ఆరిక్ అపార్ట్‌మెంట్, ఏపీఆర్ ఎన్‌క్లేవ్‌లో చోటుచేసుకుంది. సోమవారం ఉదయం సుమారు 11.30 గంటల సమయంలో హెచ్ఆర్ ఇన్విరో సంస్థకు చెందిన ముగ్గురు కార్మికులు సెప్టిక్ ట్యాంక్ శుభ్రం చేసేందుకు అపార్ట్‌మెంట్‌కు వచ్చారు. ఈ క్రమంలో ఒకరి తర్వాత ఒకరు ట్యాంక్‌లోకి దిగగా తిరిగి బయటకు రాలేదు. వీరిని బయటకు తీయడంలో హైడ్రా, ఫైర్ విభాగాలకు చెందిన సిబ్బంది శ్రమించారు. సమాచారం అందుకున్న వెంటనే హైడ్రా ూఖీూ శ్రీనివాస్ నేతృత్వంలో ణ=ఖీ బృందాలు ఘటన స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టాయి. పాతాళకాంత పరికరాల సహాయంతో ముగ్గురి మృతదేహాలను బయటకు తీశారు. మృతులను శ్రీకాకుళం జిల్లాకు చెందిన పావన్ యల్లా (20), కె.శణ్ముఖరావు అలియాస్ సుమన్ (26), సురేష్ (24)గా గుర్తించారు.

కాంట్రాక్టు సంస్థ ఆధ్వర్యంలో పనులు. .
దినేష్ ఆరిక్ అపార్ట్‌మెంట్ యాజమాన్య సంఘానికి, హెచ్ఆర్ ఇన్విరో సంస్థకు మధ్య సెప్టిక్ ట్యాంక్ శుభ్రం చేసేందుకు ఒప్పందం ఉన్నట్లు తెలిసింది. అపార్ట్‌మెంట్ సంఘం అభ్యర్థన మేరకు సదరు సంస్థ సిబ్బంది తరచూ శుభ్రపరిచే పనులు నిర్వహించేవారని సమాచారం. ఈ క్రమంలోనే సోమవారం ముగ్గురు కార్మికులు పనికి వచ్చి ప్రమాదానికి గురయ్యారు.సెప్టిక్ ట్యాంక్‌లో పేరుకుపోయిన విషపూరిత వాయువులను పీల్చడం వల్లే ఊపిరాడక వారు మృతి చెంది ఉంటారని అనుమానిస్తున్నారు. ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

రాళ్లు, కోడిగుడ్లతో బీఆర్ఎస్, కాంగ్రెస్ శ్రేణుల దాడి.. వరంగల్‌లో ఉద్రిక్తత

వరంగల్: రెండు రోజులుగా సవాళ్లు ప్రతి సవాళ్లు.. ఆరోపణలు, ప్రత్యారోపణలతో రాజకీయ వేడి పుట్టించిన వరంగల్ పశ్చిమ నియోజకవర్గం హైటెన్షన్‌కు వేదికైంది. పశ్చిమ నియోజకవర్గం కాంగ్రెస్ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్ పరస్పర ఆరోపణలతో రాజకీయ వాతావరణం వేడెక్కించారు. ఈ క్రమంలో బాలసముద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి ఇరు పార్టీల కార్యకర్తలు చేరుకోవడం ఉద్రిక్తతకు దారి తీసింది. పోలీసులు ఇరు వర్గాలను చెదరగొట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.



బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ బహిరంగ సభ తర్వాత రాజకీయం ఒక్కసారిగా వేడెక్కింది. వరంగల్ అభివృద్ధిపై కేటీఆర్ చర్చకు రావాలని నాయిని రాజేందర్‌రెడ్డి సవాల్ విసిరారు. ఆ తర్వాత బీఆర్ఎస్ నేతలు.. చర్చకు సిద్ధమని ప్రతి సవాల్ విసిరారు. దమ్ముంటే నాయిని రాజేందర్ రాజీనామా చేసి పోటీ చేయాలని మాజీ ఎమ్మెల్యే వినయ్ భాస్కర్ సవాల్ చేశారు. దీంతో బీఆర్ఎస్ శ్రేణులు కాంగ్రెస్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ముట్టడించేందుకు ప్రయత్నించాయి. అందుకు ప్రతిగా కాంగ్రెస్ కార్యకర్తలు బీఆర్ఎస్ కార్యాలయం వద్ద ఉన్న ప్లెక్సీలను చించివేశారు. రెండు పార్టీల కార్యాలయాలు పక్కపక్కనే ఉండటంతో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. పరస్పరం రాళ్లు, కోడిగుడ్లతో దాడి చేసుకున్నారు. పోలీసులు ఘటనా స్థలికి చేరుకుని ఇరువర్గాలను చెదరగొట్టారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ కార్యకర్తలను అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్లకు తరలించారు.

RN NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక

అక్షరమే ఆయుధం.. సాహిత్యమే శ్వాస..

- 24 ఏళ్ల ఉపాధ్యాయ ప్రస్థానంలో విశిష్ట గుర్తింపు పొందిన గిరీష్ కుమార్
- తెలుగు భాషా బోధనలో అంకితభావం.. డాక్టరేట్‌తో పరిశోధనా ప్రతిభ.. జిల్లా స్థాయి రిసోర్స్ పర్సన్‌గా ఉపాధ్యాయులకు శిక్షణ..

జాతీయ స్థాయిలో పురస్కారాలు

విద్యాబోధనను వృత్తిగా స్వీకరించి, తెలుగు భాషా సాహిత్య సేవను జీవిత లక్ష్యంగా మలుచుకొని గత 24 సంవత్సరాలుగా విద్యారంగంలో విశేష సేవలందిస్తున్న గిరీష్ కుమార్ ప్రస్థానం ఎంతో స్ఫూర్తిదాయకం. ఉపాధ్యాయుడిగా విద్యార్థులకు తెలుగు భాషను బోధిస్తూ, వారిలో భాష పట్ల అభిమానం, సాహిత్యం పట్ల ఆసక్తిని పెంపొందించేందుకు నిరంతరం కృషి చేస్తున్నారు. మరోవైపు పరిశోధకుడిగా, పద్యకవిగా, రచయితగా తన ప్రతిభను చాటుకుంటూ విద్యా, సాహిత్య రంగాల్లో ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నారు.

ఉన్నత విద్య.. పరిశోధనలో డాక్టరేట్

తెలుగు, సంస్కృత భాషల్లో ఎం.ఏ.తో పాటు తెలుగులో ఎం.ఫిల్ పూర్తి చేసిన గిరీష్ కుమార్, తెలుగు భాషా సాహిత్యంపై విశేష ఆసక్తితో తెలుగు నవలా సాహిత్యంపై పరిశోధన చేపట్టి ఉస్మానియా విశ్వవిద్యాలయం ద్వారా డాక్టరేట్ సాధించారు. ఆయన పరిశోధనా ప్రతిభకు గుర్తింపుగా అప్పటి గవర్నర్ డాక్టర్ తమిళిసై సౌందరరాజన్, అప్పటి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్.వి. రమణ చేతుల మీదుగా డాక్టరేట్ ప్రదానం చేయడం విశేషం. ఈ అరుదైన గౌరవం ఆయన విద్యా ప్రస్థానంలో మరపురాని ఘట్టంగా నిలిచింది.

24 ఏళ్ల ఉపాధ్యాయ ప్రస్థానం.. జిల్లా స్థాయి రిసోర్స్ పర్సన్‌గా సేవలు



గత 24 సంవత్సరాలుగా ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగుతున్న గిరీష్ కుమార్ ప్రస్తుతం తెలుగు భాషా బోధనలో తన సేవలను అందిస్తున్నారు. విద్యార్థులకు పాఠ్యాంశాల బోధనతో పాటు తెలుగు భాష గొప్పతనం, సాహిత్య విలువలు, పద్య కవిత్వంలోని మాధుర్యాన్ని పరిచయం చేస్తున్నారు. అంతేకాకుండా జిల్లా స్థాయి రిసోర్స్ పర్సన్‌గా బాధ్యతలు నిర్వహిస్తూ జిల్లాలోని తెలుగు ఉపాధ్యాయులకు శిక్షణ అందిస్తున్నారు. తన బోధనా అనుభవం, భాషా పరిజ్ఞానం, విద్యా నైపుణ్యాలను తోటి ఉపాధ్యాయులతో పంచుకుంటూ తెలుగు బోధన ప్రమాణాల పెంపునకు కృషి చేస్తున్నారు.

ఆయన వద్ద విద్యనభ్యసించిన విద్యార్థులు వందకు పైగా పద్యాలను కంఠస్థంగా అలవోకగా పఠించే స్థాయికి చేరుకోవడం విశేషం. విద్యార్థుల్లో పద్య సాహిత్యంపై ఆసక్తిని పెంపొందిస్తూ, జ్ఞాపకశక్తి, ఉచ్చారణ, భాషా పటిమను అభివృద్ధి చేసేలా ఆయన అందిస్తున్న శిక్షణ ఉపాధ్యాయుడిగా ఆయనకున్న అంకితభావానికి నిదర్శనంగా నిలుస్తోంది.

ఆయన విద్యా సేవలను గుర్తించిన జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారి చేతుల మీదుగా జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అందుకున్నారు. అలాగే శ్రీ ఆర్యాణి సకల కళా వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి విశిష్ట ప్రజ్ఞా పురస్కార మహోత్సవంలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుతో పాటు స్వర్ణ హస్త కంకణ సన్మానాన్ని అందుకున్నారు.

పద్యకవిగా జాతీయ స్థాయిలో కీర్తి

తెలుగు సాహిత్యంపై ఉన్న మక్కువతో పద్య రచనలోనూ విశేష ప్రతిభ కనబరుస్తున్న గిరీష్ కుమార్ రాజమండ్రిలోని గోదావరి గ్లోబల్ యూనివర్సిటీలో జాతీయ ఉత్తమ పద్యకవిగా సన్మానం పొందారు. ఆయన సాహిత్య ప్రతిభను గుర్తించిన భద్రాచలంలోని శ్రీశ్రీ కళా వేదిక 'అక్షర కిరీటి' బిరుదుతో ఘనంగా సత్కరించింది. అదేవిధంగా తిరుపతి వేద విశ్వవిద్యాలయం వారి చేతుల మీదుగా ఉత్తమ పండితుడిగా సన్మానం పొందారు.

సాహిత్య రచనలకు విశిష్ట గౌరవం

తెలంగాణ సారస్వత పరిషత్తు వారి ఆధ్వర్యంలో ప్రచురించిన 'జగిత్యాల జిల్లా సమగ్ర స్వరూపం' గ్రంథంలో వ్యాస రచన చేసినందుకు గిరీష్ కుమార్‌కు ప్రత్యేక గుర్తింపు లభించింది. ఈ సందర్భంగా తెలంగాణ సారస్వత పరిషత్తు ప్రధాన కార్యదర్శి డాక్టర్ జె. చెన్నయ్య, జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ చేతుల మీదుగా ఆయన సన్మానం అందుకున్నారు.

అక్షర సేవలో నిరంతర ప్రయాణం

ఒకవైపు 24 ఏళ్ల ఉపాధ్యాయ అనుభవంతో విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేస్తూ, మరోవైపు జిల్లా స్థాయి రిసోర్స్ పర్సన్‌గా తెలుగు ఉపాధ్యాయులకు మార్గదర్శనం చేస్తూ, తెలుగు భాషా సాహిత్య అభివృద్ధికి పరిశోధనలు, పద్య రచనలు, వ్యాస రచనల ద్వారా సేవలందిస్తున్న గిరీష్ కుమార్ ప్రస్థానం అభినందనీయం. విద్యను జ్ఞానంగా, సాహిత్యాన్ని సమాజానికి సందేశంగా భావిస్తూ సాగుతున్న ఆయన ప్రయాణంలో ఎన్నో పురస్కారాలు, బిరుదులు, సత్కారాలు మైలురాళ్లుగా నిలిచాయి.

అక్షరాన్ని ఆరాధిస్తూ, తెలుగు భాషా వైభవాన్ని భావితరాలకు అందించాలనే సంకల్పంతో ముందుకు సాగుతున్న గిరీష్ కుమార్ మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విద్యావేత్తలు, సాహితీవేత్తలు, అభిమానులు ఆకాంక్షిస్తున్నారు.

భార్య నాగలక్ష్మిను సర్పంచ్ గా గెలిపించాలని భర్త కందులపాటి వీరాంజనేయులు సుడిగాలి ఎన్నికల ప్రచారం

నవంబర్ 24 జన తెలంగాణ

కే.పీ.పాలెం నార్త్ గ్రామ అభివృద్ధిని కోరుకునే గ్రామ సర్పంచ్ కందులపాటి నాగలక్ష్మి ఎన్నికల గుర్తు మంచమునకు ఓట్లు వేసి గెలిపించాలని ఆమె భర్త కందులపాటి వీరాంజనేయులు ఎన్నికల ప్రచారం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం సహకారంతో కేపీ పాలెం నార్త్ గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ముందుకు సాగించాలంటే తమ భార్య నాగలక్ష్మి నీ గ్రామ సర్పంచిగా ఎన్నికలలో ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన ఓటర్లను అభ్యర్థించారు. ఈ ప్రచార కార్యక్రమంలో కూటమి పార్టీ నేతలు మరియు కే.పీ.పాలెం నార్త్ గ్రామంలో రాజకీయ పార్టీలకు అతీతంగా గ్రామ



పెద్దలు మరియు వీరాంజనేయులు అభిమానులు పలువురు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కార్తీక పౌర్ణమికి పోటెత్తిన భక్తులు...

ఒక్కరోజే 260 సత్యనారాయణ స్వామి వ్రతాలు

నవంబర్ 24 జన తెలంగాణ

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామివారి దేవస్థానానికి దత్తత దేవాలయమైన శ్రీ భూనీలా సమేత సత్యనారాయణ స్వామివారి దేవస్థానం, రంగాపురంలో కార్తీక పౌర్ణమి వేడుకలు ఘనంగా జరిగాయి.కార్తీక పౌర్ణమి సందర్భంగా మంగళవారం ఒక్కరోజే ఏకంగా 260 సత్యనారాయణ వ్రతాలు జరిగాయి. భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి వ్రతాలు జరిపించుకున్నారు.ఈ నెల 10వ తేదీ నుండి 23వ తేదీ వరకు మొత్తం 1431 వ్రతాలు జరిగినట్లు ఆలయ



అధికారులు తెలిపారు.

గోరంట్ల సర్పంచ్ అభ్యర్థిగా బి. నరసింహులు విజ్ఞప్తి

నవంబర్ 24 జన తెలంగాణ

శ్రీ సత్య సాయి జిల్లా,

పెనుగొండ నియోజకవర్గం, గోరంట్ల మండలం, గోరంట్ల మేజర్ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా భారతీయ జనతా పార్టీ బలపరిచిన బి. నరసింహులు ప్రజల ముందుకు వస్తున్నారు. గ్రామ అభివృద్ధి, ప్రజాసేవే లక్ష్యంగా పనిచేస్తానని తెలిపారు. తనపై నమ్మకంతో అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని గోరంట్ల పంచాయతీ ప్రజలను పేరు పేరునా కోరారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చేందుకు కృషి చేస్తానని, ఎలాంటి స్వార్థం లేకుండా ప్రజలకు అందుబాటులో ఉంటూ నిజాయితీగా సేవలందిస్తానని హామీ . గ్రామ అభివృద్ధికి తనకు ఒక అవకాశం కల్పించాలని ప్రజలకు విజ్ఞప్తి చేసుకుంటున్నారు.



ఘనంగా రుక్మాబాయి సమేత పాండురంగ స్వామి వారి కళ్యాణం

నవంబర్ 24 జన తెలంగాణ

పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరు మండలం కేపీ పాలెం శ్రీ పాండురంగ బీచ్ లో వేంచేసియున్న శ్రీ శ్రీ రుక్మాబాయి సమేత పాండురంగ స్వామి వారి ఆలయం నందు (14వ వార్షికోత్సవం) శ్రీ రుక్మాబాయి సమేత పాండురంగ స్వామి వారి కళ్యాణం ఆలయ వ్యవస్థాపకులు అందే రంగారావు నాగమణి పుణ్య దంపతుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ప్రముఖ సిద్ధాంతి శ్రీమాన్ పెద్దింటి అనిల్ కుమార్ ఆచార్యులు ఆధ్వర్యంలో పంచామృత అభిషేకం అర్చన పాండురంగ హోమం పూర్ణాహుతి అనంతరం నూతనంగా నిర్మించిన రుక్మిణి పాండురంగ కళ్యాణ మండపం నందు శ్రీ రుక్మాబాయి సమేత పాండురంగ స్వామి వారి కళ్యాణం ఘనంగా నిర్వహించారు. కళ్యాణం





అనంతరం నిర్వహించిన మురళి కోలాటం భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. సాయంత్రం ఐదు గంటలకు సముద్రుడికి విష్ణు హారతి కార్యక్రమం ఘనంగా నిర్వహించగా ఈ కార్యక్రమానికి నరసాపురం మున్సిపల్ చైర్ పర్సన్ కొత్తపల్లి శైలజ ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ఆలయాలలో భక్తులకు అన్న సమారాధన కార్యక్రమం ఏర్పాటు చేశారు. గ్రామం నలుమూలల నుండి సుమారుగా 5000 మంది భక్తులు పాల్గొని కళ్యాణమును తిలకించి స్వామివారి ప్రసాదమును స్వీకరించారు. ఉదయం 6 గంటల నుండి ఆలయ వరకు ఏర్పాటు చేసిన ఉచిత రవాణా సౌకర్యమును వందలాది మంది భక్తులు సద్వినియోగపరుచుకున్నారు.

సోమేశ్వర శర్మ గారు మృతి చెందడం సంతాపం వ్యక్తం చేసిన గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం.

నవంబర్ 24 జన తెలంగాణ

ఇల్లందు వాస్తవ్యులు మాకు అత్యంత ఆప్తులు గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం ఉపాధ్యక్షులు బ్రహ్మశ్రీ సోమేశ్వర శర్మ గారి మృతి పట్ల తీవ్ర విచార0 వ్యక్తం చేస్తున్నట్లు గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు రామా వజ్జల. రవికుమార్

శర్మ ,కార్యదర్శి రామాచార్యులు తెలిపారు. బ్రాహ్మణ సమాజానికి అన్ని విధాల ఉపయోగం పడ్డ సోమేశ్వర శర్మ గారి మృతి బ్రాహ్మణ సమాజానికి తీరని లోటని వారి ఆత్మకు శాంతిని కలిగించాలని

శ్రీ సీతారామచంద్ర స్వామి వారిని ప్రార్థిస్తూ, శర్మ గారి కుటుంబ సభ్యులకు మా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నట్లు, గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం, భద్రాద్రి బ్రాహ్మణ పురోహిత సంఘం అధ్యక్షులు, మరియు సంఘ సభ్యులు తెలియజేశారు



దళితుడిపై కర్రలు, ఇనుప పైపులతో దాడి చేసిన వ్యక్తులపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలి:

- ఎమ్మార్పీఎస్ డిమాండ్
- ఎస్సీ కమీషన్ కు ఫిర్యాదు చేసిన బాధితుడు..

నవంబర్ 24 జన తెలంగాణ

ఈనెల 21వ తేదీన పల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలోని రింగురోడ్డు సెంటర్లో ఉన్న శ్రీనిధి వైన్స్ కు అనుబంధంగా ఉన్న కూల్ డ్రింక్స్ షాపు వద్ద దళిత యువకులపై కర్రలు,ఇనుప పైపులతో దాడి చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని అట్రాసిటీ కేసు నమోదు చేయాలని ఎమ్మార్పీఎస్ నాయకులు మాచర్ల రూబెన్ తో కలిసి బాధితుడు బొల్లెద్దుల దినేష్ సోమవారం ఎస్పీ కమీషన్ కు ఫిర్యాదును అందజేశారు. శనివారం మద్యాహ్నం సుమారు 3 గంటల సమయంలో దాహమేస్తుందని దినేష్ కు పరిచయమున్న నాగిరెడ్డి అనే వ్యక్తిని మంచినీళ్ళు అడిగినందుకు నీవు అడిగితే నేను ఇవ్వాలా అంటూ కులం పేరుతో దూషించారని,



ఎందుకలా మాట్లాతున్నారని అడిగినందుకు మమ్మల్నే ఎదిరిస్తారా అంటూ వైన్స్ నిర్వాహకులు పులుసు ప్రతాపరెడ్డి,

జూలకంటి నాగిరెడ్డి తోపాటు మరికొందరు అసభ్యకరంగా మాట్లాడి అక్కడున్న కర్రలు,ఇనుప పైపులతో మాపై దాడి చేసి మిమ్మల్ని చంపినా దిక్కులేదు అని బెదిరించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.

ఎమ్మార్పీయస్ నాయకులు మాచర్ల రూబెన్ మాదిగ మాట్లాడుతూ ఈఘటన జరిగి మూడు



రోజులవుతున్నా పోలీసులు చర్యలు తీసుకోకపోగా దాడిచేసిన వారితో రాజీపడాలని, లేకుంటే మీ మీదా కేసు నమోదు చేస్తామని బాధితుడి కుటుంబ సభ్యులను పోలీసులు బెదిరిస్తున్నారని తెలిపారు.దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోకపోతే ఎమ్మార్పీఎస్ తీవ్ర స్థాయిలో ఉద్యమిస్తామని రూబెన్ హెచ్చరించారు.

నిర్మల దాస్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి!

కూటమి సర్పంచ్ అభ్యర్థికి మద్దతుగా ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ విజ్ఞప్తి

నవంబర్ 24 జన తెలంగాణ

పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరు మండలం కాళీపట్నం తూర్పు గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా కూటమి ప్రభుత్వం బలపరిచిన బాలు నిర్మల దాస్‌కు మద్దతుగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ మంగళవారం ప్రచారం నిర్వహించారు. నిర్మల దాస్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించి, గ్రామ అభివృద్ధికి అవకాశం కల్పించాలని గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.



సీతారాంపురం సౌత్ గ్రామ సర్పంచ్ ఎన్నికలలో గెలిచేది కత్తెర గుర్తు

- ఎంపీటీసీ చెరుకూరి ప్రవంతి ప్రసాద్ రాజు ధీమా

నవంబర్ 24 జన తెలంగాణ

సీతారాంపురం సౌత్ గ్రామ సర్పంచ్ ఎన్నికలలో రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పశ్చిమగోదావరి జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముదునూరి ప్రసాద్ రాజు సారథ్యంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి మేడిది నాగమల్లేశ్వరి తన సమీపంలో ప్రత్యర్థి పై సుమారుగా 300 ఓట్లు మెజార్టీతో గెలుపొందుతున్నట్లు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు సీతారాంపురం సౌత్ ఎంపీటీసీ సభ్యులు చెరుకూరి ప్రవంతి ప్రసాద్ రాజు అన్నారు. మంగళవారం సీతారాంపురం సౌత్ గ్రామంలో గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థి మేడిది నాగమల్లేశ్వరి కి ఎన్నికల అధికారులు కేటాయించిన కత్తెర గుర్తుపై అత్యధిక ఓట్లు వేయాలని గెలుపు కోసం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సౌత్ గ్రామంలో సుమారుగా 3720 ఓటర్లు ఉండగా సుడిగాలి ఎన్నికల ప్రచారం రెండుసార్లు



పూర్తి చేశామని ఎన్నికల ప్రచారంలో సర్పంచ్ అభ్యర్థి నాగమల్లేశ్వరి కి మంచి స్పందన లభిస్తోందని ఈనెల 26వ తేదీ జరిగే గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికలలో మంచి మెజార్టీతో గెలుపొందడం ఖాయమని తెలిపారు. సీతారాంపురం సౌత్ గ్రామములో కత్తెర గుర్తు గెలుపొందుతున్నట్లు జోష్యం చెప్పారు. ఈ ప్రచార కార్యక్రమంలో సీతారాంపురం సౌత్ గ్రామ మాజీ సర్పంచ్ దొండపాటి వెంకట్, వాసుకూరి నరసింహస్వామి, రావి విజ్జి బాబు, గుడిసె నాగరాజు, అద్దంకి బ్రహ్మాజీ తో పాటు పలువురు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

చాముండేశ్వరి అమ్మవారి ని దర్శించుకున్న జై భీమ్ రాష్ట్ర అధ్యక్షులు పోతుల వెంకటేశ్వర్లు దంపతులు

నవంబర్ 24 జన తెలంగాణ

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పలనాడు జిల్లా అమరావతి దేవస్థానములో చాముండేశ్వరి దేవి అమరేశ్వర స్వామి సన్నిధిలో జై భీమ్ రాష్ట్ర అధ్యక్షులు పోతుల వెంకటేశ్వర్లు వారి సతీమణి ధనలక్ష్మి లు కార్తీక మాసం సందర్భంగా దర్శించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారు రెండు తెలుగు రాష్ట్రాల(ఆంధ్రప్రదేశ్, తెలంగాణ) ప్రజలందరూ కార్తీక పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేస్తూ స్వామి వారి సన్నిధిలో పూజా కార్యక్రమంలో పాల్గొని పరమశివుని ఆశీస్సులు రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలపై ఉండాలని మనసారా ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.



RN NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
బుధవారం నవంబర్ 25, 2026

ఆమనగల్‌లో ఘనంగా 'గత్తెర' సినిమా ప్రారంభోత్సవం

•కక్లాప్ కొట్టి ప్రారంభించిన మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు, స్థానిక ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి,

నవంబర్ 24 జన తెలంగాణ



కడ్తాల్‌కు చెందిన కమ్మికర్ రజనీకాంత్ దర్శకత్వంలో రజనీష్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై తెరకెక్కుతున్న చిత్రం

ఆమనగల్ మున్సిపాలిటీ కేంద్రంలో రజనీష్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై తెరకెక్కుతున్న 'గత్తెర' సినిమా ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కడ్తాల్ మండల కేంద్రానికి చెందిన కమ్మికర్ రజనీకాంత్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రానికి రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై క్లాప్ కొట్టి సినిమా షూటింగ్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆమనగల్ మున్సిపల్ చైర్మన్ పత్యా నాయక్, మాజీ బీసీ కమిషన్ సభ్యులు ఆచారి తదితర ప్రజాప్రతినిధులు పాల్గొని చిత్ర బృందానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ చిత్రంలో మిస్టర్ ఇండియా రాకేష్ హీరోగా నటిస్తుండగా, రూపావతి, ప్రవళిక హీరోయిన్లుగా నటిస్తున్నారు. ప్రముఖ నటులు బాబు మోహన్, తనికెళ్ల భరణి, జబర్దస్త్ రాజమౌళితో పాటు పలువురు ఇతర నటీనటులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఈ సందర్భంగా చిత్ర బృందం మాట్లాడుతూ, 'గత్తెర' సినిమాను ప్రేక్షకులకు నచ్చేలా రూపొందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ సినిమా సందేశాత్మకమైన చిత్రమని, ఆరోగ్యమే మహాభాగ్యం అనే కాన్సెప్ట్ తో తెరకెక్కిస్తున్నానన్నారు. ఇందులో ఆమనగల్ ప్రాంతంలో సినిమా తెరకెక్కడం స్థానికంగా ఆనందకరమైన విషయమని, స్థానిక ప్రాంతాలకు సినిమా రంగంలో గుర్తింపు లభించేలా ఈ చిత్రం దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కడ్తాల్ మండలానికి చెందిన కమ్మికర్ రజనీకాంత్ దర్శకుడిగా సినిమా రంగంలో అడుగుపెట్టి, ఆమనగల్ ప్రాంతాన్ని చిత్రీకరణ వేదికగా ఎంచుకోవడం స్థానికంగా పలువురిలో ఆసక్తిని కలిగిస్తోంది. సినిమా విజయవంతం కావాలని పలువురు ప్రజాప్రతినిధులు, స్థానికులు చిత్ర బృందానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు, ఆమనగల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి, సర్పంచ్ రాయకంటి బిక్షపతి, ఉపసర్పంచ్ యాదగిరిరెడ్డి, కౌన్సిలర్ మహేష్, డిసిసి ప్రధాన కార్యదర్శి చేగురి వెంకటేష్, మండల పార్టీ అధ్యక్షుడు కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు శివలింగం, రంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి క్యామ రాజేష్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు షాబుద్దీన్, ఎన్ ఎస్ యుఐ ఫరీద్, యూత్ మండల అధ్యక్షుడు శ్రీకాంత్, వేణుగోపాల్, శ్రీను, శ్రీరాములు, విక్రమ్, కుమార్ మరియు చిత్ర యూనిట్ సభ్యులు, నటీనటులు, స్థానిక ప్రజాప్రతినిధులు, అభిమానులు, స్థానిక ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

సేవలాల్ విగ్రహభూమి పూజకు తరిలిరావలి . చైర్మన్ పత్యనాయక్.

నవంబర్ 24 జన తెలంగాణ



పవిత్ర పుణ్యక్షేత్రమైన శ్రీ మద్దిమడుగు ఆంజనేయస్వామి ప్రాంగణంలో సుమారు 20 ఎకరాల విశాలమైన ప్రదేశంలో మన బంజారా ఆరాధ్య దైవమైన శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ విగ్రహ భూమి పూజా కార్యక్రమానికి ప్రతి గిరిజన లంబాడి బిడ్డ స్వచ్ఛందంగా తరలి రావాలని మున్సిపల్ చైర్మన్ పత్య నాయక్.. పిలుపు ఇవ్వడం జరిగింది.. కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో గౌరవనీయులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు పవిత్రమైన ప్రదేశంలో గిరిజనులు అధికంగా పూజించే శ్రీ మద్దిమడుగు ఆంజనేయ స్వామి దేవాలయ ప్రాంగణంలో.శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ విగ్రహా భూమి పూజ గొప్ప పరిణామం అని. పత్య నాయక్... చెప్పడం జరిగింది గత ప్రభుత్వంలో కూడా సేవలాల్ విగ్రహాలు పెట్టామని ఆర్భాటాలు చేయడం జరిగింది కానీ గిజనులు లంబాడీ సోదరులు ఉండేది... తాండాలలో... గిరిజన గూడాలలో.... వారికి అందుబాటులో విగ్రహాలు పెట్టకుండా కేవలం... మమ... అని. అనిపించుకునే కార్యక్రమంలో భాగంగా ఎక్కడో హైదరాబాద్ నడిబొడ్లు పెట్టడం ఎవరికీ అందుబాటులో.లేని చోటులో పెట్టడం కేవలం...మమ... అనే కార్యక్రమం మాత్రమే.... కానీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గిరిజన లంబాడి సోదరులకు అందుబాటులో ఉండే విధంగా నల్లమల్ల నడిబొడ్లు పెట్టడం చాలా సంతోషకరమైన విషయమని గిరిజన సోదాలు హర్షం వ్యక్తం చేస్తున్నారని ఈరోజు పత్రికా ప్రకటన ద్వారా తెలియజేయడం జరిగింది..గిరిజనులకు ఏది చేయాలన్న కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ఈరోజు గిరిజనులు స్థాయిలో వచ్చారు అంటే అప్పటి ఇందిరా గాంధీ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన రిజర్వేషన్ ఫలితమే అని పత్య నాయక్ చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో వెల్దండా మండలం సింగిల్ విండో వైస్ చైర్మన్ శంకర్ నాయక్, గిరిజన నాయకులు బిచ్య నాయక్, మాజీ ఎంపీపీ అనిత విజయ్ నాయక్, సర్పంచ్ రాజేశ్వరి మల్లేష్ నాయక్, ఉప సర్పంచ్ సురేష్ నాయక్, సింగిల్ విండో డైరెక్టర్లు ఆనంద్ కుమార్, కిషన్ నాయక్,ఆదివాసి రాష్ట్ర కోఆర్డినేటర్ కృష్ణ నాయక్,మాజీ సర్పంచ్ పంతు నాయక్, , రాగ్య నాయక్, మల్లేష్ నాయక్, శ్రీను నాయక్, శ్రీధర్ నాయక్, గిరిజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మానవత్వానికి మారుపేరు.. మానవసేవే మాధవసేవ

•అనారోగ్యంతో పోరాడుతున్న వీరేష్‌కు రూ.7,600 ఆర్థిక చేయూత

నవంబర్ 24 జన తెలంగాణ



ఆపదలో ఉన్నవారికి నేనున్నానంటూ భరోసా కల్పిస్తూ మానవత్వానికి నిలువెత్తు నిదర్శనంగా నిలుస్తున్నారు మానవసేవే మాధవసేవ గ్రూప్ సభ్యులు. అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఓ నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందించి తమ ఉదారతను చాటుకున్నారు.

ఏకలవ్య నగర్‌కు చెందిన 43 ఏళ్ల వీరేష్ కాలుకు తీవ్ర ఇన్ఫెక్షన్ సోకడంతో ఆరోగ్య పరిస్థితి విషమించింది. ఇన్ఫెక్షన్ తీవ్రత కారణంగా కాలు తొలగించాల్సిన ప్రమాదం ఏర్పడింది. కుటుంబ సభ్యులు తమ వద్ద ఉన్న డబ్బుతో ఇప్పటికే వైద్యం చేయించినప్పటికీ ఆరోగ్యం మెరుగుపడలేదు. దీంతో వీరేష్‌ను సిద్ధిపేట జిల్లా లక్ష్మక్కపల్లిలోని ఆర్వీఎం ఆసుపత్రిలో చేర్పించారు.

భర్త వైద్యానికి పెద్ద మొత్తంలో ఖర్చులు అవుతుండటంతో ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న వీరేష్ భార్య గౌరీ, మానవసేవే మాధవసేవ గ్రూప్ అడ్మిన్ కుమ్మరి రాజును సంప్రదించి సహాయం కోరారు. ఆమె ఆవేదనను అర్థం చేసుకున్న కుమ్మరి రాజు వెంటనే గ్రూప్ సభ్యులకు విషయం తెలియజేశారు. దీంతో గ్రూప్‌కు చెందిన 13 మంది కుమ్మరి రాజు, అహ్మద్ అలీఖాన్ సాబ్, చిరంజీవి, కృష్ణ, రషీద్, బాలరాజ్, ఉపేందర్ రెడ్డి, గోల్డ్ శ్రీనివాస్, రాధిక, అనిత, డాక్టర్ సుధాకర్, మహేష్, రామకృష్ణ సభ్యులు స్పందించి రూ.7,600 ఆర్థిక సహాయాన్ని సమకూర్చారు. ఈ మొత్తాన్ని మంగళవారం గ్రూప్ అడ్మిన్ కుమ్మరి రాజు స్వయంగా వీరేష్ భార్య గౌరీకి అందజేశారు.తమ కుటుంబం కష్టాల్లో ఉన్న సమయంలో మానవతా దృక్పథంతో స్పందించి ఆర్థిక సహాయం అందించిన ప్రతి ఒక్కరికీ వీరేష్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

కందగిరి క్షేత్రంలో ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రునాయక్ ప్రత్యేక పూజలు



నవంబర్ 24 జన తెలంగాణ



మహబూబాబాద్ జిల్లా కురవి మండలం కందికొండ గ్రామంలోని ప్రసిద్ధ కందగిరి శ్రీ లక్ష్మీనరసింహస్వామి, శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయాలను ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్, ఎమ్మెల్సీ అభ్యర్థి సర్వోత్తమ రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని స్వామివారిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

వీధి పోరాటమే ప్రజాస్వామ్యానికి చివరి రక్షణ: జస్టిస్ కురియన్ జోసెఫ్ పిలుపు --

నవంబర్ 24 జన తెలంగాణ



పౌరసమాజానికి దిశానిర్దేశం

అధికారం మితిమీరినప్పుడు, వ్యవస్థలు మౌనం వహించినప్పుడు... వీధే సత్యానికి వేదికవుతుంది. నిరసనే ప్రజాస్వామ్యానికి ప్రాణవాయువవుతుంది! సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ కురియన్ జోసెఫ్ చేసిన సంచలనాత్మక వ్యాఖ్యలు నేడు దేశంలోని ప్రతి ప్రజాస్వామ్యవాది గుండెల్లో తీవ్ర ఆలోచనా మథనాన్ని, సరికొత్త పోరాట స్ఫూర్తిని రగిలిస్తున్నాయి. రాజ్యాంగ వ్యవస్థలపై ప్రజలకు నమ్మకం సన్నగిల్లడం అంటే అది కేవలం ఒక ప్రభుత్వంపై అసంతృప్తి కాదు, ప్రజాస్వామ్య పునాదులకే ముప్పు అని ఆయన స్పష్టం చేశారు. చట్టసభలు చర్చలను విస్మరించినప్పుడు, న్యాయవ్యవస్థ సామాన్యుడికి దూరమైనప్పుడు...శాంతియుత ప్రజా నిరసనలే వీధి పోరాటాలే రాజ్యాంగాన్ని కాపాడే చివరి ఆయుధం" అని ఆయన ఇచ్చిన పిలుపు ఒక చారిత్రక అవసరాన్ని నొక్కి చెబుతోంది.

ప్రజాస్వామ్యం నలిగిపోతున్న వేళ స్ఫూర్తిదాయక హెచ్చరిక

ప్రస్తుత కేంద్ర ప్రభుత్వ హయాంలో స్వతంత్ర రాజ్యాంగ వ్యవస్థలన్నీ తమ ప్రాధాన్యతను, స్వయం ప్రతిపత్తిని కోల్పోతున్నాయనే ఆందోళన సర్వత్రా వ్యక్తమవుతోంది.

వ్యవస్థల లొంగిపోక: దర్యాప్తు సంస్థలు రాజకీయ ప్రత్యర్థులను అణచివేసే సాధనాలుగా మారడం, ఎన్నికల వ్యవస్థ పారదర్శకతపై ప్రశ్నలు తలనెత్తడం, ప్రజాస్వామ్యానికి నాల్గవ స్తంభమైన మీడియా పాలకుల భజన బృందంగా మారడం గమనిస్తున్నాం.

హక్కుల కాలరాచివేత: పార్లమెంటులో ప్రజాసమస్యలపై చర్చలు లేకుండానే చట్టాలు ఆమోదించడం, ప్రశ్నించే స్వతంత్ర గొంతులను, మేధావులను అణచివేయడం నేటి క్రూర వాస్తవాలు.

ఇటువంటి చీకటి రోజుల్లో, జస్టిస్ కురియన్ జోసెఫ్ వ్యాఖ్యలు భయపడి వెనకడుగు వేస్తున్న పౌరులకు ధైర్యాన్నిచ్చే పవిత్ర మంత్రంలా నిలుస్తున్నాయి.

వీధి పోరాటం అరాచకం కాదు... అది ప్రజాస్వామ్య ఊపిరి!

ప్రభుత్వాలు ఎంత అణచివేతకు దిగినా, దేశంలో ప్రజాస్వామిక శక్తులు మరియు కాక్రోచ్ జనతా పార్టీ వంటి శ్రేణులు శాంతియుతంగా వీధుల్లోకి వచ్చి చేస్తున్న పోరాటాలు అరాచకానికి చిహ్నాలు కావు. అవి ఈ దేశ రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్య విలువలను కాపాడుకునే సంకల్ప ప్రతీకలు.

పవిత్ర హక్కు: మన రాజ్యాంగం మనకు కేవలం ఓటు వేసే హక్కును మాత్రమే ఇవ్వలేదు, పాలకుల తప్పులను నిలదీసే 'శాంతియుత నిరసన హక్కు'ను కూడా ఇచ్చింది.

చారిత్రక బాధ్యత: చరిత్రలో ఏ నియంతృత్వమైనా ప్రజాపోరాటాల ముందే మోకరిల్లింది. న్యాయస్థానాల తలుపులు మూసుకుపోయినా, చట్టసభలు మౌనం వహించినా... విజ్ఞులైన ప్రజల గొంతుకలు వీధుల్లో నినదించాలి.

పౌరులారా కదలండి... ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందాం!

జస్టిస్ కురియన్ జోసెఫ్ చూపిన మార్గం మనకు ఒక విషయాన్ని స్పష్టం చేస్తోంది---మౌనం వహించడం అంటే నియంతృత్వానికి సహకరించడమే! భయాన్ని వీడండి, మౌనాన్ని ఛేదించండి.

రాజ్యాంగం మనకిచ్చిన హక్కుల రక్షణ కోసం, రాబోయే తరాల భవిష్యత్తుకోసం శాంతియుతంగా, ఐక్యంగా, ఐక్యతతో వీధి పోరాటాల్లో భాగస్వాములు కావడమే నేటి ప్రతి భారతీయుడి ప్రాథమిక ధర్మం.

ప్రజాస్వామ్యం కేవలం రాజ్యాంగ పుస్తకాల్లో ఉండే అక్షరం కాదు... అది ప్రజా క్షేత్రంలో పౌరులు చేసే నిరంతరం పోరాటం

ఐఎన్ నగర్‌లో తాగునీటి సమస్యలు పరిష్కరిస్తాం



పైప్‌లైన్ లీకేజీ సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్తాం.. ఏకే మురుగేష్ హామీ

నవంబర్ 24 జన తెలంగాణ



గౌతంనగర్ డివిజన్ పరిధిలోని ఐఎన్ నగర్‌లో ఉప్పునీటి పైప్‌లైన్ లీకేజీ కారణంగా రోడ్డుపై నీరు నిలిచి ప్రజలు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్న సమస్యను స్థానికులు మాజీ కార్పొరేటర్, కాంగ్రెస్ నాయకుడు ఏకే మురుగేష్ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఆయన మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు దృష్టికి సమస్యను తీసుకెళ్లి, సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

అలాగే బస్తీలో వినియోగానికి సరిపడా నీరు అందక ఇబ్బందులు పడుతున్నామని, బోరు వేయించాలని స్థానికులు కోరగా, హనుమంతన్నతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. పేద ప్రజలకు ఎల్లప్పుడూ మైనంపల్లి హనుమంతరావు, కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటారని భరోసా ఇచ్చారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు వై. ప్రవీణ్, కృష్ణ గౌడ్, మొహమ్మద్ ఫరీద్, శ్రీనివాస్ చారి, లక్ష్మి, లక్ష్మణ్, యాదగిరి గౌడ్, గ్యార ప్రవీణ్, విక్కీ, సుదర్శన్, నర్సింలు, రాజు తదితర కాలనీవాసులు పాల్గొన్నారు.

కార్తీక పౌర్ణమి వేడుకలు..

భవానీ రామలింగేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు

• భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు.. కార్తీక దీపం వెలిగించి గ్రామ ప్రజల శ్రేయస్సు కోరిన సర్పంచ్ ఉలుపాల స్వప్న శేఖర్ రెడ్డి

నవంబర్ 24 జన తెలంగాణ





కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని తీదేడు గ్రామంలోని శ్రీశ్రీశ్రీ భవానీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. కార్తీక మాసం చివరి పౌర్ణమి సందర్భంగా ఆలయంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొనగా, భక్తులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా తీదేడు గ్రామ సర్పంచ్ ఉలుపాల స్వప్న శేఖర్ రెడ్డి ఆలయానికి చేరుకుని భవానీ రామలింగేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తితో కార్తీక దీపం వెలిగించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలందరూ ఆనందంతో,ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని, ప్రతి కుటుంబంలో ఆనందం, ఐశ్వర్యం వెల్లివిరియాలని ప్రార్థించారు. గ్రామంలో సుఖశాంతులు నెలకొని, ప్రజల మధ్య ఐక్యత, సౌభ్రాతృత్వం పెంపొందాలని స్వామివారిని వేడుకున్నారు.

కార్తీక మాసంలో శివారాధన, దీపారాధనకు ఎంతో విశిష్టత ఉందని, ఈ మాసంలో భక్తితో చేసే పూజలు, దీపారాధనలు ఆధ్యాత్మిక ప్రశాంతతను కలిగిస్తాయని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ దైవచింతనతో ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొంటూ భక్తిభావాన్ని పెంపొందించుకోవాలని ఆకాంక్షించారు. కార్తీక పౌర్ణమి సందర్భంగా ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజలు భక్తుల్లో ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని నింపాయి.

లోకేశ్వరం మండలం లో ఘనంగా కార్తీక పౌర్ణమి సంబరాలు

నవంబర్ 24 జన తెలంగాణ



ఉమామహేశ్వర ఆలయంలో గోదావరి వంతెన వద్ద భక్తులు కార్తీకదీపం శివాలయంలో పూజలు జరిపారు అందులో భాగంగా మాట్లాడుతూ డాక్టర్ సురేష్ ఆర్ఎంపి గ్రామస్తులు విడిసి పెద్దమనుషులు పాల్గొన్నారు సంవత్సరానికి ఒకసారి వచ్చే కార్తీకమాసంలో అందరూ బాగుండాలని శివాలయంలో పూజ చేశారు

RNI NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
బుధవారం నవంబర్ 25, 2026

గ్రాండ్‌గా 'వాషింగ్టన్ సుందర్' టీజర్ విడుదల.. డిసెంబర్‌లో మూవీ విడుదల

జన తెలంగాణ సినిమా



ఎస్.ఎస్. మూవీ కార్పొరేషన్ బ్యానర్‌పై సత్య వినుగొండ హీరోగా నటిస్తూ, స్వీయ దర్శకత్వంలో నిర్మిస్తున్న చిత్రం 'వాషింగ్టన్ సుందర్'. ఈ సినిమాలో శీతల్ భట్, అనూశ్రీ రాయ్ కథానాయికలుగా నటిస్తుండగా, 'బలగం' సంజయ్ (విలన్‌గా), 'జాతిరత్నాలు' ప్రేమ్ కుమార్, మురళీధర్ గౌడ్, సమ్మెట గాంధీ, నరేన్, నాగమహేష్, దేవ్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. షూటింగ్, పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు పూర్తి చేసుకుని విడుదలకు సిద్ధమైన ఈ చిత్ర ప్రమోషన్లలో భాగంగా, సోమవారం (నవంబర్ 23) హైదరాబాద్‌లోని ప్రసాద్ ల్యాబ్స్ వేదికగా 'వాషింగ్టన్ సుందర్' టీజర్ లాంచ్ కార్యక్రమాన్ని గ్రాండ్‌గా నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో హీరో, దర్శకుడు, నిర్మాత సత్య వినుగొండ మాట్లాడుతూ.. "సినిమా అంటే నాకు ఎంతో ప్యాషన్. నేను ఇప్పటివరకు మూడు సినిమాలు చేశాను. మొదటి రెండు సినిమాల పేర్లు జనాలకు అంతగా తెలియకపోవచ్చు కానీ, ఈ మూడో సినిమా 'వాషింగ్టన్ సుందర్' మాత్రం ప్రతి ఒక్కరికీ గుర్తుండిపోతుంది. నిర్మాతగా, దర్శకుడిగా, హీరోగా మూడు బాధ్యతలను ఒకేసారి మోయడం అంత సులభం కాదు. క్వాలిటీ విషయంలో ఎక్కడా రాజీ పడకుండా, రోజూ ఉదయం 4 గంటలకే నిద్రలేచి 150 కిలోమీటర్ల దూరం ప్రయాణించి మరీ టీమ్ అంతా ఎంతో కష్టపడి ఈ చిత్రాన్ని పూర్తి చేశాం. ఈ సినిమా కోసం అనిల్ రావిపూడి, అనుదీప్ కె.వి., ' వేణు ఉడుగుల, శివ నిర్వాణ, హరీష్ శంకర్ వంటి దర్శకులు నన్ను ఆశీర్వదించి ఎంతో సపోర్ట్ చేశారు. అలాగే గుంటూరుకు చెందిన నన్ను జోగిపేటలో సొంత మనిషిలా ఆదరించి సహకరించిన ప్రేమ్ కుమార్, అంజన్న, సంతోష్ అన్నలకు ప్రత్యేక కృతజ్ఞతలు. సంగీత దర్శకుడు నందన్ రాజ్ బొబ్బిలి నాకు సొంత అన్నలా అండగా నిలబడి, తన మ్యూజిక్‌తో సినిమాను నెక్స్ట్ లెవెల్‌కు తీసుకెళ్లారు. మా అమ్మ కోరిక మేరకే 'ఎస్.ఎస్. మూవీ కార్పొరేషన్' బ్యానర్ స్థాపించాను. కసితో పనిచేశాను, ఈ సినిమాతో తప్పకుండా విజయం సాధిస్తామనే నమ్మకం ఉంది. ఇప్పుడు విడుదలైన టీజర్ కేవలం శాంపిల్ మాత్రమే. వచ్చే నెలలో సినిమాను గ్రాండ్‌గా విడుదల చేయబోతున్నాం. తెలుగు ప్రేక్షకులు, మీడియా మిత్రులు నన్ను, మా 'వాషింగ్టన్ సుందర్' చిత్రాన్ని ఆదరించాలని కోరుకుంటున్నాను" అని తెలిపారు.

ఇంకా చిత్రయూనిట్ సభ్యులు మాట్లాడుతూ.. ఈ సినిమా ఘన విజయం సాధించాలని కోరారు.

సత్య వినుగొండ, అనూశ్రీ రాయ్, శీతల్ భట్, 'బలగం' సంజయ్, 'జాతిరత్నాలు' ప్రేమ్ కుమార్, మురళీధర్ గౌడ్, సమ్మెట గాంధీ, నరేన్, నాగమహేష్, ఛత్రపతి శేఖర్, రాకెట్ రాఘవ,దేవ్ తదితరులు నటించిన ఈ చిత్రానికి

బ్యానర్: ఎస్.ఎస్. మూవీ కార్పొరేషన్
సంగీతం: నందన్ రాజ్ బొబ్బిలి
సినిమాటోగ్రఫీ: మధు బసిరెడ్డి
ఎడిటర్: శ్రీ మేనగ
పీఆర్వో: బి. వీరబాబు
సహ నిర్మాతలు: బి. ప్రేమ్ కుమార్, అంజయ్య దన్నారం, జీవన్ రెడ్డి పోతులూరి
కథ, దర్శకత్వం, నిర్మాత: సత్య వినుగొండ

అర్జున్ కుమార్తెపై అనుచిత వ్యాఖ్యలు.. నటుడు బయిల్వాన్ రంగనాథన్‌పై కేసు నమోదు



తన పెద్ద కుమార్తె, నటి ఐశ్వర్య పై సోషల్ మీడియాలో అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారంటూ.. నటుడు, యూట్యూబర్ బయిల్వాన్ రంగనాథన్‌పై అర్జున్ సర్జా పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు చెన్నై సైబర్ క్రైమ్ పోలీసులు రంగనాథన్‌తో పాటు మరో వ్యక్తిపై మూడు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు.

ఇటీవల తన చిన్న కుమార్తె అంజనా వివాహం జరిగిన సంగతి తెలిసిందే. అయితే ఈ వేడుకకు పెద్ద కుమార్తె ఐశ్వర్య హాజరు కాకపోవడంపై సోషల్ మీడియాలో చర్చ మొదలైంది. కొందరు దీనికి సంబంధించిన వీడియోలు, వ్యక్తిగత జీవితంపై ఆధారాలు లేని ఆరోపణలు ప్రచారం చేశారు. ఈ క్రమంలో ఐశ్వర్య వ్యక్తిగత అలవాట్ల గురించి కూడా అనుచిత వ్యాఖ్యలు చేసినట్లు అర్జున్ తన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఎలాంటి ఆధారాలు లేకుండా ఇలాంటి ఆరోపణలు చేయడం వల్ల తన కుమార్తె ప్రతిష్ఠకు భంగం కలుగుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

ఆ చిత్రాలను మనసులో పెట్టుకుని 'భోగి' చూడొద్దు: సంపత్ నంది

అర్జున్ ఫిర్యాదు నేపథ్యంలో చెన్నై సెంట్రల్ క్రైమ్ బ్రాంచ్‌కు చెందిన సైబర్ క్రైమ్ విభాగం కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టింది. మూడు సెక్షన్ల కింద బైల్వాన్ రంగనాథన్ (ఝీఎఅశ్రీఝుఅ ఝుఅస్ఝుఅఘ్ఝుఅ)తో పాటు మరొకరిపై కేసు నమోదు చేసింది. ఈ క్రమంలో విచారణకు హాజరుకావాలని రంగనాథన్‌కు పోలీసులు నోటీసులు జారీ చేశారు. దీంతో ఆయన పోలీసు కార్యాలయానికి హాజరయ్యారు. అక్కడ అధికారులు ఆయనను ఏడు గంటలకు పైగా విచారించినట్లు సమాచారం.

'నాన్న కుట్టి' అందరికీ నచ్చేలా ఉంటుంది.. ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో విజయ్ ఆంటోని

జన తెలంగాణ సినిమా



విజయ్ ఆంటోని, ప్రీతీ అస్రానీ ప్రధాన పాత్రల్లో 'నాన్న కుట్టి' అనే సినిమాని విజయ్ ఆంటోని ఫిల్మ్ కార్పోరేషన్ బ్యానర్ మీద మీరా విజయ్ ఆంటోని సమర్పణలో ఫాతిమా విజయ్ ఆంటోని నిర్మాణంలో ము. మారన్ తెరకెక్కించారు. ఈ సినిమాకి సర్వంత్ రామ్ క్రియేషన్స్ బ్యానర్ అధినేత రామంజనేయులు జవ్వాజీ సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఈ మూవీని నవంబర్ 27న రిలీజ్ చేయబోతోన్నారు. ఈ క్రమంలో మంగళవారం నాడు ట్రైలర్‌ను రిలీజ్ చేశారు.

'దియా నీకు అమ్మ అంటే చాలా ఇష్టమా?' అని తండ్రి అడగడం.. ఇష్టమే అని పాప చెప్పడం.. 'నువ్వు చిన్నప్పటి నుంచి అమ్మను చూడలేదు కదా?' అని తండ్రి అనడం.. 'నీకు దేవుడంటే ఇష్టం కదా నాన్న కుట్టి? నువ్వు దేవుడ్ని చూశావా నాన్న కుట్టి? అని పాప చెప్పిన సమాధానంతో ట్రైలర్ ఓపెన్ అవుతుంది. ఆ ఒక్క డైలాగ్‌తోనే సినిమా ఎమోషన్ ఏంటి అన్నది అర్థం అవుతుంది. 'మా నాన్నని ఏం అడిగినా కొనిస్తాడు. ఇది అసలు ఓ విషయమే కాదు.. ఆయన ఎంత పెద్దోడో తెలుసా?' అని పాప చెప్పిన డైలాగ్‌తో సినిమా ఎలా ఉండబోతోందో తెలుస్తోంది. ఫాదర్ అండ్ డాటర్ రిలేషన్‌ని అద్భుతంగా చూపిస్తూనే మాస్, యాక్షన్ ఆడియెన్స్‌కి కావాల్సిన అన్ని రకాల అంశాలతో సినిమాని తెరకెక్కించారని ట్రైలర్ చూస్తేనే తెలుస్తోంది. ఈ మేరకు నిర్వహించిన ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో..

విజయ్ ఆంటోని మాట్లాడుతూ .. "నాన్న కుట్టి' సినిమా అద్భుతంగా వచ్చింది. ఫస్ట్ హాఫ్ బేస్‌లా ఉంటుంది. సెకండాఫ్ ఎమోషనల్‌గా ఉంటుంది. ప్రతీ ఒక్కరూ అద్భుతంగా నటించారు. లిథాన్య పాత్రతో అందరూ కనెక్ట్ అవుతారు. నాకు ఈ జర్నీలో సపోర్ట్ చేసిన బాష్యశ్రీ గారికి థాంక్స్. 'నాన్న కుట్టి' అందరికీ నచ్చేలా ఉంటుంది. నవంబర్ 27న మా చిత్రాన్ని రిలీజ్ చేయబోతోన్నాం. మా మూవీని తెలుగులో విడుదల చేస్తున్న సురేష్ బాబు గారికి థాంక్స్' అని అన్నారు.

నిర్మాత ఫాతిమా విజయ్ ఆంటోని మాట్లాడుతూ .. "నాన్న కుట్టి' చిత్రాన్ని మగవాళ్లందరికీ అంకితం చేస్తున్నాను. పదేళ్ల వయసుకి నాన్న అంటే ఏంటో అర్థం కాదు.. 20, 30 ఇలా వయసు పెరుగుతూ ఉంటే.. నాన్న గొప్పదనం అందరికీ అర్థం అవుతుంది. చిన్నతనంలోనే మా నాన్న మా అందరినీ వదిలి వెళ్లిపోయాడు. అందరూ గొప్ప తండ్రులు, అన్నదమ్ముల్లుగా వ్యవహరించండి. తల్లిదండ్రుల్ని కలిగి ఉన్న వారే ఈ ప్రపంచంలో అధిక ధనవంతులు. మా 'నాన్న కుట్టి' చిత్రం నవంబర్ 27న రిలీజ్ అవుతుంది. అందరూ తప్పకుండా చూడండి' అని అన్నారు.

దర్శకుడు ము. మారన్ మాట్లాడుతూ .. "నాన్న కుట్టి' సినిమాకి అవకాశం ఇచ్చిన విజయ్ గారికి, ఫాతిమా గారికి థాంక్స్. మా మూవీని తెలుగులో రిలీజ్ చేస్తున్న సురేష్ ప్రొడక్షన్స్‌కి థాంక్స్. ఇందులో అన్ని రకాల అంశాలు ఉంటాయి. తండ్రీకూతుళ్ల రిలేషన్‌ని మరింత అద్భుతంగా చూపించాం. మేం మంచి కంటెంట్‌తో రాబోతోన్నా. అందరూ మాకు సపోర్ట్ చేయాలని కోరుకుంటున్నాను' అని అన్నారు.

ప్రీతి అస్రాని మాట్లాడుతూ .. "నాన్న కుట్టి' నాకు ఎంతో ప్రత్యేకమైన చిత్రం. అమ్మ ప్రేమను అందరూ సెలెబ్రేట్ చేస్తారు. కానీ నాన్న ప్రేమను అంతగా సెలెబ్రేట్ చేయరు. నాన్న గొప్పదనం, త్యాగాన్ని చూపించేలా ఈ చిత్రం ఉంటుంది. 'నాన్న కుట్టి' మంచి సినిమాగా నిలుస్తుంది. ఇందులో తండ్రీకూతుళ్ల సెంటిమెంట్ మాత్రమే కాకుండా యాక్షన్, కామెడీ ఇలా అన్నీ ఉంటాయి. అందరూ కలిసి చూసేలా మా చిత్రం ఉంటుంది. విజయ్ ఆంటోని గారితో వర్క్ చేయడం ఆనందంగా ఉంది. ఫాతిమా గారు మంచి వ్యక్తి. నవంబర్ 27న మా సినిమా థియేటర్లోకి రాబోతోంది. అందరూ చూడండి' అని అన్నారు.

కిష్కింధపురి డైరెక్టర్ కౌశిక్ మాట్లాడుతూ .. "ఫాతిమా గారు చాలా మంచి వ్యక్తి. భార్యగా, నిర్మాతగా, వ్యక్తిగా ఆమె చాలా గ్రేట్. విజయ్ ఆంటోని గారు ప్రతీ సారి అద్భుతమైన కథల్ని అందిస్తుంటారు. రియలిస్టిక్ పాత్రలు, సినిమాలు, సంగీతంతో అందరినీ ఆకట్టుకుంటూ ఉంటారు. ఆయన చేసే ప్రతీ పనిలో నిజాయితీ కనిపిస్తుంటుంది. 'నాన్న కుట్టి' మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నాను' అని అన్నారు.

లారా విజయ్ ఆంటోని మాట్లాడుతూ .. "నాన్న కుట్టి' చిత్రంలో ఫాదర్ అండ్ డాటర్ సెంటిమెంట్‌తో పాటుగా అన్ని రకాల ఎమోషన్స్ ఉంటాయి. నవంబర్ 27న మా చిత్రం రాబోతోంది. అందరూ చూడండి' అని అన్నారు.

సింగర్ మౌషిమి నేహా మాట్లాడుతూ .. "నాన్న కుట్టి' చిత్రం ఎంతో ఎమోషనల్‌గా ఉంటుంది. నాకు ఇంత మంచి అవకాశం ఇచ్చిన విజయ్ ఆంటోని గారికి, ఫాతిమా గారికి థాంక్స్. కొన్నేళ్ల క్రితం మా నాన్నని కోల్పోయాను. ఇందులోని పాట వింటూ ఉంటే ఎప్పుడూ కన్నీరు వస్తూనే ఉంటుంది. ఉన్నప్పుడే తల్లిదండ్రుల్ని జాగ్రత్తగా చూసుకోండి' అని అన్నారు.

బాష్యశ్రీ మాట్లాడుతూ .. "నాన్న కుట్టి' చిత్రానికి పని చేయడం ఆనందంగా ఉంది. క్లైమాక్స్ చూసి చాలా సార్లు ఏడ్చేశాను. బేబీ లిథన్య, విజయ్ కాంబో సీన్స్ అందరినీ కదిలిస్తాయి. ఇందులో మాటలు, పాటలు రాశాను. కూతురి కోసం తాపత్రయ పడే తండ్రి, కూతురి కోసం ప్రాణాలు ఇచ్చే తండ్రి పాత్రలో విజయ్ ఆంటోని జీవించారు. ఈ చిత్రం నా మనసులో ఎప్పటికీ నిలిచి ఉంటుంది' అని అన్నారు.

'ఆది రుద్రాక్ష' మూవీ గ్లిమ్స్ విడుదల

పంచమహాశక్తుల నేపథ్యంలో పౌరాణిక యాక్షన్ థ్రిల్లర్
గ్లిమ్స్‌కు విజయ్ ఆంటోని ప్రశంసలు

జన తెలంగాణ సినిమా



పంచమహాశక్తులు, మహారహస్యం, దుష్టశక్తుల మధ్య జరిగే పోరాటం నేపథ్యంలో తెరకెక్కుతున్న పౌరాణిక యాక్షన్ థ్రిల్లర్ 'ఆది రుద్రాక్ష'. షేక్ మహబూబ్ బాషా నిర్మాణంలో, ఆర్యన్ రచన, దర్శకత్వంలో రూపొందుతున్న ఈ సినిమా తొలి గ్లిమ్స్‌ను హైదరాబాద్‌లోని రామానాయుడు స్టూడియోలో విడుదల చేశారు.

సినిమా గ్లిమ్స్‌లో వినిపించిన వాయిస్ ఓవర్ ఆసక్తికరంగా సాగింది. నాగ, గజ, వ్యాఘ్ర, మయూర తదితర శక్తుల ప్రస్తావనతో పాటు, యుగయుగాలుగా ఓ మహారహస్యానికి రక్షణగా నిలిచిన పంచరక్షకుల కథను పరిచయం చేశారు. ఆ రహస్యాన్ని చేజిక్కించుకోవడానికి ప్రయత్నించే దుష్టశక్తులు, వాటిని ఎదుర్కొనే మహావీరుడి నేపథ్యంలో కథ సాగనున్నట్లు గ్లిమ్స్ ద్వారా వెల్లడించారు. మహాదేవుని సంకల్పానికి ప్రతిరూపంగా ఓ వీరుడు రణరంగంలోకి అడుగుపెట్టే సన్నివేశాలు ఆకట్టుకున్నాయి.

ఈ సందర్భంగా దర్శకుడు ఆర్యన్ మాట్లాడుతూ.. కార్తీక పౌర్ణమి పర్వదినం రోజున తమ సినిమా గ్లిమ్స్ విడుదల కావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. తాను ఎంతో ఇష్టపడి రాసుకున్న కథను వెండితెరపైకి తీసుకొస్తుండటం సంతోషాన్నిస్తోందని చెప్పారు. సినిమా గ్లిమ్స్‌ను ప్రముఖ నటుడు విజయ్ ఆంటోని గారు వీక్షించి, అభినందించడం తమ చిత్రబృందానికి మరింత ఉత్సాహాన్నిచ్చిందని తెలిపారు. త్వరలోనే రెగ్యులర్ షూటింగ్ ప్రారంభించి ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని అందించేలా సినిమాను రూపొంస్తామని పేర్కొన్నారు.

నిర్మాత షేక్ మహబూబ్ బాషా మాట్లాడుతూ.. 'ఆది రుద్రాక్ష' చిత్రానికి అండగా నిలుస్తూ సహకరిస్తున్న ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. దర్శకుడు ఆర్యన్ అద్భుతమైన కథను సిద్ధం చేశారని, కథపై ఆయనకున్న స్పష్టత, అంకితభావం తమను ఎంతగానో ఆకట్టుకున్నాయని చెప్పారు. చిత్రాన్ని మంచి నాణ్యతతో ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి అందరం సమష్టిగా కృషి చేస్తున్నామని అన్నారు.

హీరోయిన్ రూప మాట్లాడుతూ.. ఆర్యన్ చెప్పిన కథ తనకు ఎంతో నచ్చిందని, ఇందులో భాగమయ్యే అవకాశం కల్పించినందుకు దర్శకనిర్మాతలకు కృతజ్ఞతలు తెలిపారు. మంచి కథతో రూపొందుతున్న ఈ సినిమాలో నటించడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు.

చిత్ర యూనిట్ సభ్యులు నవీన్, సందీప్, శ్రీనివాస్ మాట్లాడుతూ.. 'ఆది రుద్రాక్ష' కథాంశం ఎంతో ఆసక్తికరంగా, ప్రత్యేకంగా ఉందని అన్నారు. దర్శకుడు ఆర్యన్ ఆలోచనను తెరపై అద్భుతంగా ఆవిష్కరిస్తున్నారని తెలిపారు. చిత్రబృందంలోని ప్రతి ఒక్కరి సహకారంతో, పరమశివుడి ఆశీస్సులతో ఈ సినిమా ప్రేక్షకుల ఆదరణ పొందుతుందనే నమ్మకం వ్యక్తం చేశారు.

ఆర్యన్ ప్రధాన పాత్రలో నటిస్తున్న ఈ చిత్రంలో పౌరాణిక అంశాలు, మహాశక్తులు, యాక్షన్ సన్నివేశాల మేళవింపుతో కథను రూపొందిస్తున్నారు. విజువల్ ఎఫెక్ట్స్‌కు ప్రత్యేక ప్రాధాన్యమిస్తూ తెరకెక్కిస్తున్న ఈ చిత్రం తొలి గ్లిమ్స్‌తోనే ప్రేక్షకుల్లో ఆసక్తిని పెంచింది.

సాంకేతిక బృందం: ఆర్యన్ ప్రొడక్షన్ బ్యానర్‌పై తెరకెక్కుతున్న ఈ చిత్రానికి ఛాయాగ్రహణం రుద్ర సాయి, సంగీతం అభిషేక్ రూఫస్ అందిస్తున్నారు. విజువల్ ఎఫెక్ట్స్ బాధ్యతలను డాక్టర్ హవ్రన్.ఎ నిర్వహిస్తున్నారు. బొను రూపా సహకారం అందిస్తున్నారు. కళ్యాణ్ సముద్రాల స్టిల్స్ అందించగా, సందీప్ కుందుర్తి ప్రచార చిత్రాల రూపకల్పన చేపట్టారు. పీఆర్ఓగా రమేష్ గోపిశెట్టి వ్యవహరిస్తున్నారు.

'టేబుల్ ఫర్ టు, ఛైర్ ఫర్ ఒన్'..



సామాజిక మాధ్యమాల్లో ఎప్పుడు ఏ విషయం వైరల్ అవుతుందో చెప్పలేం. తాజాగా ప్రముఖ నటుడు రితేశ్ దేశ్‌ముఖ్ ఇన్‌స్టాలో పోస్టు చేసిన ఓ ఫొటో కూడా అలాగే నెటిజన్ల దృష్టిని విశేషంగా ఆకర్షిస్తోంది. ఓ రెస్టారెంట్లో రితేశ్, ఆయన భార్య జెనీలియా కలసి ఫుడ్‌ను ఆస్వాదిస్తున్న ఫొటో అది. రితేశ్ ఒడిలో కూర్చున్న జెనీలియా తన భర్తకి ఫుడ్ అందిస్తూ కనిపిస్తున్నారు. 'టేబుల్ ఫర్ టు, ఛైర్ ఫర్ ఒన్' అనే క్యాప్షన్‌తో రితేశ్ దీన్ని పంచుకున్నారు. ఈ ఫొటోపై నెటిజన్లు స్పందిస్తూ, వారిద్దరి బంధం రాజీవ్ గాంధీ-సోనియా గాంధీలను (ఝుఅఱజ +ఝఅఎష్ట్రఱ-ఎశీఅఱుఝ +ఝఅఎష్ట్రఱ) తలపిస్తోందని కామెంట్లు పెడుతున్నారు. ఇటీవల రాహుల్ గాంధీ తన తల్లిదండ్రులు సోనియా, రాజీవ్‌ల మధ్య ప్రేమ గురించి చెబుతూ చేసిన వ్యాఖ్యలను ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నారు.

మిర్చిబజ్జీలు వేసి.. బన్ మస్కా తిని.. అమీర్‌పేటలో విజయ్ ఆంటోనీ రాహుల్ ఇటీవల సోనియా గాంధీ రాసిన 'బిలాంగింగ్: ఏ జర్నీ ఆఫ్ లవ్' పుస్తకావిష్కరణ కార్యక్రమంలో మాట్లాడుతూ తన చిన్నప్పటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. "కుటుంబమంతా కలసి భోజనం చేసే సమయంలో మా నాన్న ఒడిలో అమ్మ కూర్చొనేవారు. ప్రతిసారీ ఇలాగే జరిగేది. ఇది సాధారణ విషయమే అని అనుకొనేవాడిని. కానీ నా స్నేహితుల ఇంటికి వెళ్లినప్పుడు మాత్రం వాళ్ల తల్లిదండ్రులు అలా ఒడిలో కూర్చొని కనిపించేవారు కాదు. అది నాకు ఆశ్చర్యం కలిగించేది" అని రాహుల్ చెప్పారు. ఇప్పుడు రితేశ్, జెనీలియాలు కూర్చున్న తీరు కూడా అచ్చం రాహుల్ చెప్పినట్లే ఉందంటూ నెటిజన్లు స్పందిస్తున్నారు.

Published at H.NO. 1-107/3, PALAKURTHIVILLAGE, RAMAGUNDAM DIST, KARIMNAGAR TELANGANA Editor: R. CHAITANYA, RNI NO. TELTEL/2014/61071 Cell: 9701676775